నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
4 డిసెంబర్
2023
పేజీలు 8
గుంటూరు పల్నాడు

# అధికారమా.. నువ్వెక్కడా..?



- అగ్రవర్ణ కీచక పర్వానికి ముక్కు పచ్చలారని గిరిజన బాలిక బలి
- అగ్రవర్ణానికి చెందిన నిందితుడి లైంగిక వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్య
- చిలువూరు గిరిజన బాలిక ఆత్మహత్య పట్ల ప్రభుత్వం చిన్న చూపు?
- ఘటన జరిగి నెలన్నర గడుస్తున్నా బాధిత కుటుంబాన్ని పరామర్శించని జిల్లా యంత్రాంగం
- జీ ఓ - 95 ప్రకారం బాధిత గిరిజన కుటుంబానికి అందని కనీస పరిహారం
- కిక్కురుమనని గిరిజన, ప్రజా, పౌర హక్కుల సంఘాలు, ఎస్టీ కమిషన్
- నిందితుడు టీడీపీకి అండగా నిలిచే ఓ వర్గానికి చెందడంతో ప్రతిపక్షం మౌనం?

అగ్రవర్ణ భావజాలం నెత్తికెక్కిన కొందరు కామాంధులు కీచక పర్వానికి తెరతీస్తున్నారు. జనారణ్యంలో సంచరిస్తున్న మానవ మృగాలు అమాయక గిరిజనుల మాన ప్రాణాలపై సైంధవ దాడి చేస్తున్నాయి. చట్టాలు ఎన్ని వున్నా మానవ మృగాల్లో మార్పు రావడం లేదు. మహిళల రక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలితాన్ని ఇవ్వడం లేదు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సిన గిరిజన, ప్రజాదప, పౌరహక్కుల సంఘాలు,ఎస్టీ కమీషన్ కిక్కురుమనడం లేదు. రాజకీయ రగడ జరిగితే తప్పా ప్రభుత్వం స్పందించడం లేదు. ఎస్సీ - ఎస్టీ సబ్ ప్లాన్ , జీఓ - 95 ప్రకారం పరిహారం అమలులో అంతులేని జాప్యం జరుగుతుంది.దుగ్గిరాల మండలం చిలువూరులో అగ్రవర్ణానికి చెందిన నిందితుడి లైంగిక వేధింపులు తాళలేక తనువు చాలించిన గిరిజన బాలిక పై ప్రత్యేక కథనం. - గుంటూరు మేజర్ న్యూస్

3 లో

## తెలంగాణ ఫలితాలతో ప్రజలు..
# మార్పు కోరుకుంటున్నారా..!?



తెలంగాణా ఫలితాలు ఆంధ్రలో తీవ్ర చర్చలకు దారి తీస్తోంది.అక్కడ అధికార బీఆర్ఎస్ వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించారు.ప్రజలు మార్పు కోరుకుంటున్నట్లు స్పష్టమైన తరుణంలో రానున్న కాలంలో కూడా ఇదే జరుగుతుందన్న భావన వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో ఆంధ్రలో కూడా ఇవే పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంటుందా అన్న కోణంలో చర్చ జరుగతోంది.కాగా టిడిపి, జనసేన, కాంగ్రెస్ నేతలు మాత్రం తెలంగాణా ఫలితాలే ఆంధ్రలో కూడా చోటు చేసుకుంటాయని స్పష్టం చేస్తున్నారు. అయితే ఆంధ్రలో జనసేనకు ఉన్నంత వేగం తెలంగాణాలో లేకపోవడం విశేషం. రానున్న ఆంధ్ర ఎన్నికల్లో కూడా జనసేన ప్రభావం ఆదే విధంగా ఉంటే టిడిపి, జనసేన కూటమి కొంత నైరాశ్యం చెందే అవకాశం ఉంటుందనటంలో ఏ మాత్రం సందేహం లేదు.కాగా,తెలంగాణాలో జరిగిన రాజకీయాలు ఆంధ్రలో పనిచేయవని సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలే మళ్ళీ వైసిపిని అధికారంలోకి తీసుకువస్తాయని వైసిపి నేతలు వ్యాఖానిస్తున్నాయి. ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ గెలుపు ఓటములపై అంతర్మథనం కొనసాగుతూనే ఉంది.

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా

3 లో



## దివ్యాంగులకు
# చేయూతనిద్దాం

- జెసి రాజకుమారి పిలుపు
- ఘనంగా మార్చ్ ఫాస్ట్ నిర్వహణ
- ఘనంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైకల్యం ఏదైనా కూడా శరీరానికే కాని, మనసుకు కాదని, ఏదైనా సాధించగలమనే దృఢసంకల్పం కల్గి అందరికీ స్ఫూర్తినిస్తున్న దివ్యాంగులకు చేయుతనిచ్చి, ఆసరాగా నిలిచి గౌరవిద్దామని సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎన్.టీ.ఆర్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలలో సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, జెడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ కత్తెర క్రిస్టినా, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల, సీనియర్ సిటీజన్స్ సహాయ కార్పొరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ పాల్గొన్నారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దివ్యాంగులు తోటి వారికి సహాయపడాలనే ఆలోచన, అందరూ కలసి వుండడం చాలా సంతోషం కలిగిస్తుందని, మేము ఎవరికి తీసిపోమని మాకు మేమే సాటి అన్నట్టుగా మార్చ్ ఫాస్ట్ చాలా చక్కగా నిర్వహించారని, వైకల్యం అడ్డురాకూడదని నా కాళ్ళ మీద నేను నిలబడి సాధించాలనే ధైర్యం దివ్యాంగులకు వుండాలన్నారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, విపరీతమైన పోటీ ఏర్పడిందని , అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, వారు చేయగలిగిన పనులు కల్పించి వారితో చక్కగా పని చేయించుకోవాలన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి పది చొప్పున రూ. 65 లక్షల విలువ చేసే 70 మూడు చక్రాల స్కూటర్లను పంపిణీ చేయడం జరిగిందని, మరికొన్ని ప్రభుత్వాన్ని అడిగి వున్నామని, ప్రభుత్వం నుండి వచ్చిన తరువాత జాబితాలో వున్నవారికి అందించడం జరుగుతుందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రూ. 5 లక్షల వరకు 0.5 శాతం వడ్డీతో రుణం అందజేస్తుందని, ఇద్దరు ఎంప్లాయిస్ ష్యూరిటీ ఇవ్వాల్సి వుందని అందువలన దీనిని ఎవరు ఉపయోగించుకోవడం లేదన్నారు. ఎవరైనా చిరు వ్యాపారం, ఇంటిలో ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ ను, టెంట్ హౌస్ గాని నెలకొలపుకుంటామంటే జిల్లా యంత్రాంగం ఎంప్లాయ్ ష్యూరిటీ ఇప్పించి లోన్ ఏర్పాటు చేయించడం జరుగుతుందని, దీనిని ఉపయోగించుకోవాలనికోరుతున్నానన్నారు. అలాగే సమగ్ర శిక్షలో 17 భవిత సెంటర్లు ఉన్నాయని, వాటిలోని ఖాళీలను భర్తీ చేయడం జరిగిందన్నారు. ఈ సెంటర్లను స్కూల్స్ కు దగ్గరలో ఏర్పాటు చేయడం జరిగిందని , ఫిజియో థెరఫీ చేయించుకోవచ్చన్నారు. విభిన్న ప్రతిభావంతులను అన్ని విధాల ఆదుకోవడంలో ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని , విద్యా, వైద్యం, సంక్షేమం, ఉపాధి కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టిందన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ వారిని అభినందిస్తూ, అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. జెడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెనీ కత్తెర క్రిస్టినా మాట్లాడుతూ విభిన్న మిగతా 3వ పేజీలో

## మిచౌంగ్ తుఫాన్ పట్ల ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ప్రజలకు హెచ్చరికలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి**





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తుఫాను ప్రభావం వల్ల గుంటూరు జిల్లాలో బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదివారం. సూచించారు. ప్రజలకు వర్షం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. భారీ వర్షం కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచించింది. తుఫాను జిల్లాలోకి ప్వకాశాలున్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకొనిగుంటూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కలెక్టరేట్ మిగతా 3వ పేజీలో

## ఆపదలో ఉన్న వారికి అండగా బ్రహ్మనాయుడు



వినుకొండ, మేజర్‌న్యూస్: పట్టణంలోని రెడ్డి నగర్ ఆదిత్య స్కూల్ దగ్గర అద్దె ఇంట్లో నివసిస్తున్న ఒక సాధారణ మద్య తరగతి ఒకే కుటుంబంలో 8,6,4 సంవత్సరాల వయసు గలిగిన ముగ్గురు అక్క చెల్లెలు రిషిత, పావన, హర్ష ,స్కూల్ నుండి వచ్చి దాబ పై ఆడుకుంటుండగా కరెంట్ తీగలు తగలడంతో వారి శరీరాలు కాలిపోయాయి.చిన్నారులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, విషయం తెలుసుకున్న వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు , విద్యుత్ ఘాతానికి గురై గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి వారికి తన వంతు సహాయంగా లక్షరూపాయల ఆర్థిక సహాయం చిన్నారుల తల్లిదండ్రు లకు అందజేసిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ చిన్నారులు త్వరగా కోలుకొని ఇంటికి రావాలని ఆకాంక్షించారు. ఈ ఘటన ను సిఎం దృష్టికి తీసుకెళ్ళామని, వారు కూడా సాను కూలంగా స్పందించారని తెలిపారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు..

## సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలో ఆదివారంసామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతము నిర్వహించారు. శ్రీ ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం వారి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల గోసంరక్షణ శాల కళ్యాణమండపం నందు జరిగింది. ఆర్యవైశ్య సంఘానికి చెందిన దంపతులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని వైభవంగా నిర్వహించారు. సంఘ నాయకులు సింగరి మధుసూదన్ రావు, నోముల వెంకటరమణ, దేవరశెట్టి రవికుమార్, తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. భక్తులకు సంఘ నాయకుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

## మీ వెంటే... మేముంటాం.... శివరామన్న



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: నమ్ముకున్న కార్యకర్తల కోసం మొండిగా నిలబడే నిబద్ధతగల నాయకుడు యువనేత డాక్టర్ కోడెల శివరాం వెంటే మేమంతా ఉంటాం అంటూ సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యకర్తలు మరోసారి రుజువు చేశారు. ముప్పాళ్ల మండలం తొండేపి గ్రామంలో పెద్దయన డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ర్యాలీగా బయలుదేరిన తెలుగు తమ్ము ళ్లు జోహార్ డాక్టర్ కోడెల... వర్ధిల్లాలి యువనేత డాక్టర్ కోడెల శివరాం నాయకత్వం అంటూ నినాదాలు చేస్తూ తమ అభిమాన నాయకుడు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ కు అభిమానంతో భారీ గజ మాలతో సాదర స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

# ఘనంగా రెడ్ల కార్తీక వనసమరాధన

వినుకొండ, మేజర్‌న్యూస్: యోగి వేమారెడ్డి సేవ సమితి ఆధ్వర్యంలో తొమిదవ సమరాధనకు పెద్ద సంఖ్యలో రెడ్డి వర్గీయులు హాజరయ్యారు. కార్యక్రమనికి ముఖ్యఅతిధులుగా అఖిల భారత రెడ్ల సంక్షేమ సమైక్య గౌరవ అధ్యక్షులు గోలమారు. తాతిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రెడ్ల సంక్షేమ సమైక్య గౌరవ అధ్యక్షులు పొలిమేర. వెంకటరెడ్డి.తోపాటుగా మరికొందరు సంఘ పెద్దలు పాల్గొన్నారు.తొలుత యోగి వేమ రెడ్డి, వైస్ రాజశేఖర్ రెడ్డి యోగివేమన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలకు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు కోలాటం నిర్వహించారు .అనంతరం కోలాట బృదనికి, లక్కీ డ్రిప్ లో పలువురి కి బహుమతులు ప్రధానం చేశారు. ప్రతి మహిళకు చీరల పంపిణీ చేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిధులు ప్రసంగించారు.వినుకొండ తిరుమల నర్సింగ్ హొమ్ ఆధ్వర్యంలో చెవి ముక్కు గొంతు సంబంధించిన వాటికి స్కానింగ్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చికిత్సలు అవసరమైన వారికి సలహాలు



ఇస్తూ తమ వైద్యశాలలో అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేస్తున్నట్లు తిరుమల నర్సింగ్ హొమ్ డైరెక్టర్ కూరపాటి అప్పిరెడ్డి తెలిపారు. భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు ఆర్. శివారెడ్డి, మోలే. వెంకటేశ్వర్ రెడ్డి, అనుమల. నాసర్ రెడ్డి, పగడాల. వెంకటరామిరెడ్డి, ఎంపీపీ. మేడం. జయరామిరెడ్డి, ఎంపీపీ. మరియు కన్వీనర్ చెన్నకేశవరెడ్డి, ట్రెజరర్ రామిరెడ్డి, సెక్రటరీ పెద్దిరెడ్డి సుధాకర్, రెడ్డి గంధం బాలి రెడ్డి ఎక్స్ మార్కెట్ చైర్మన్ కొత్త కృష్ణారెడ్డి,లు పాల్గొన్నారు.

# టపాసులు పేల్చి... స్వీట్లు పంచిన కార్యకర్తలు..!!

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా టపాసులు పేల్చి స్వీట్లు పంచి తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు తెలియపరిచారు. సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చుక్కా చంద్రపాల్ మాట్లాడుతూ... దక్షిణాదిన కర్నాటకలో ప్రారంభమైన కాంగ్రెస్ జైత్రయాత్ర తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మీదుగా మిగిలిన ఉత్తరాది రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని, అలాగే ముఖ్యం గా 2024 ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్లో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటంలో తెలంగాణ దొరల పాలన అంతమైందని, అలాగే, ఆంధ్రప్రదేశ్లో , కూడా కాంగ్రెస్ పార్టీ వస్తే, కుల రాజకీయాలు పోయి ప్రజాస్వామ్య కాంగ్రెస్ పార్టీ వస్తే



బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మాదం శెట్టి వేదాద్రి, మాజీ మార్కెట్ వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ షేక్ జలీల్, జిల్లా కార్యదర్శులు కొత్త లక్ష్మయ్య, తుమ్మలగుంట రామకృష్ణమూర్తి, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు కోటా ఆనంద్,, బీసీ సెల్ నాయకులు శంకర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గుజ్జర్లపూడి కన్నా, జెట్టి శేఖర్, రాజుపాలెం మండలం నాయకులు షేక్ ఆ రీప్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ హైదర్ ఆలీ, గార్లపాటి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు షేక్ అమీర్, సేవాదళ్ నాయకులు సిద్దేల మోహన్ రావు పాల్గొన్నారు.

## వైకల్యాన్ని ఆత్మస్థైర్యంతో జయించాలి

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: దివ్యాంగులు దేవుడిచ్చిన అద్భుతాలని, వారు ఆత్మస్థైర్యంతో వైకల్యాన్ని జయించేలా మనమందరం ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొమెరపూడి సర్పంచ్ కొరివి అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని చిమట లీలావతి ఫౌండేషన్ వారి కమిట్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆ సంస్థ సత్తెనపల్లి ఏరియా సమన్వయకర్త సిహెచ్ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... దివ్యాంగులు ప్రస్తుత పోటీ సమాజానికి తగినట్లుగా ఎదిగేందుకు అవసరమైన వనరులు, వసతులు ప్రభుత్వం అందిస్తుందని, వీటితోపాటు స్వచ్ఛంద సేవా సంస్థలు అందిస్తున్న సహాయాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కమిట్మెంట్ సంస్థ గ్రామంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక సేవా కార్యక్రమాలను



నిర్వహిస్తుందని వివరించారు. ఆ సంస్థ సత్తెనపల్లి సమన్వయకర్త నాగేశ్వరరావు మాట్లాడుతూ... సంస్థ ఆధ్వర్యంలో కొమెరపూడి , నందిగం ,గణపవరం గ్రామాల్లో సంస్థ పనిచేస్తుందని, ఆయా గ్రామాల్లో దివ్యాంగుల కోసం ప్రత్యేక సేవ కార్యక్రమాలను నిర్వహి స్తున్నామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత మూడు రోజులుగా ఈ కేంద్రాల్లో వికలాంగులకు ఆటల ,పాటల పోటీలు నిర్వహించామని , విజేతలకు బహుమతులు పంపిణీ చేశామన్నారు. కార్యక్ర మంలో మండల నాయకులు ఈసా, స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు జాఫర్, పెద్దలు రాహుల్ దరియా, దరియా హుస్సేన్, రహంతుల్లా పాల్గొన్నారు.

## బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ

వినుకొండ, మేజర్‌న్యూస్: “బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ” కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కలిసి ప్రవేశపెట్టిన పథకాలను పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఆదివారం 16 వార్డులో ఇంటింటికి తిరిగి మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను పంచడం జరిగినది. యూనిట్ ఇంచార్జ్ జానీ మాట్లాడుతూ ఈరోజు మనం తెలంగాణ ఫలితాలను చూసాము, నియంతృత్వ పాలన, అధికార దుర్వినియోగం చేస్తే విజ్ఞులైన ప్రజలు సమయం చూసుకొని ఓటు అనే ఆయుధంతో తరిమి కొడతారని మరోసారి రుజువైంది. ఉద్యోగస్తులకు గెలిచిన వారంలోనే సిపిఎస్ రద్దు చేస్తానని అన్న మాట ఏమైందని ప్రశ్నించారు? భవన నిర్మాణ కార్మికుల



కడుపు మీద కొట్టింది మీ ప్రభుత్వం కాదా? అని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం మీ వల్ల కాలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ల సబ్సిడీ లోన్లను ఎత్తివేసారన్నారు. ఎస్సీలకు అందజేస్తున్న 200 యూనిట్ల ఉచిత కరెంటును ఎత్తివేశారన్నారు. ప్రతి సంవత్సరం ఇస్తానన్న జాబ్ క్యాలెండర్ ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమానికి యూనిట్ ఇన్చార్జి యువ నాయకుడు షేక్ జానీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తుల నరసింహారావు, పాల్గొన్నారు.

## సిపిఐ అభ్యర్థి విజయంపై హర్షం వ్యక్తం



వినుకొండ, మేజర్‌న్యూస్: తెలంగాణలో నవంబర్ 30న జరిగిన శాసనసభ ఎన్నికల్లో 3వ తేదీ ఆదివారం నాడు వెలువడిన ఎన్నికల ఫలితాలలో ఖమ్మం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం నుండి సిపిఎం కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ఘన విజయం సాధించడం పట్ల ఆంధ్రప్రదేశ్ సిపిఐ పల్నాడు జిల్లా సమితి హర్షం వ్యక్తం చేస్తున్నదని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విజయం సిపిఐ వామపక్ష ప్రజాస్వామ్య లౌకిక వాదుల ఐక్య ఘనవిజయంగా ఆయన అభివర్ణించారు. తెలంగాణలో బిఆర్ఎస్, బిజెపిని ఓడించి ఘన విజయం సాధించిన కాంగ్రెస్ నాయకత్వానికి ముఖ్యంగా ఎన్నికల కమిటీ నేత రేవంత్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని మతసామరస్యాన్ని కాపాడుటకు తగు చర్యలు తీసుకొని విశాల ప్రజానీకం ఆశించే ప్రజారంజక పాలన సాగించాలని ఆయన కోరారు.

## ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన ఉండాలి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని75 తాళ్లూరు గ్రామంలో అవధూత అయోధ్య స్వామి ఆశ్రమ ంలో ఆదివారం నరసరాపేట, వినుకొండ, గుంటూరు ఆధ్యాత్మిక గురువులచే సాయి సన్నిధి ప్రవచనాలు సత్సంగం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు పాల్గొని మాట్లాడుతూ చిన్ననాటి నుండి ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని వారన్నారు. సాయి సత్సంగం ప్రవచనంలో తెలుసుకోవడం పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని వారన్నారు. అవధూత అయోధ్య స్వామి ఆశ్రమంలో సాయి ప్రవచనాలు జరుపుకోవడం శుభ పరిణామం అని వారన్నారు. అనంతరం భక్తులచే సాయి చరిత్ర, అయోధ్య స్వామి భజనావలి భక్తులచే కార్యక్రమాలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదలతో పాటు అన్నదాన కార్యక్రమం ఆధ్యాత్మిక పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయోధ్య స్వామి ఆశ్రమం కమిటీ నిర్వాహకులు తాటి కోటేశ్వరమ్మ రామకృష్ణ స్వతంత్ర భారతి జగదీష్ సాయి వెంకయ్య స్వామి శ్రీనివాసరెడ్డి పానయ్య మునుగోటి శ్రీనివాసరావు నాగిరెడ్డి సాయి హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు సంబరాలు జరుపుకున్న యువజన నాయకులు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రియ హెూటల్ సెంటర్లో కాంగ్రెస్ యువజన అధ్యక్షులు గంటా గోపి ఆధ్వర్యంలో పటాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపుతో రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన ను ప్రజలు కోరుకున్నారని గోపి అన్నారు. ప్రజల్లో పెను మార్పులు వస్తున్నాయని తల్లి కాంగ్రెస్ ను బిడ్డలు గుర్తించి తమ పార్టీని గెలిపించుకున్నారని గోపి అన్నారు. రేవంత్ రెడ్డి కృషి ఫలించిందని గోపి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సుభాని సీనియర్ కాంగ్రెస్ నేత జానీ పలువురు కాంగ్రెస్ నేతలు టిడిపి నేతలు మల్లాట్ రఫీ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు చేయూతనిద్దాం

(మొదటి పేజీ తరువాయి)



ప్రతిభావంతులను ఇంత చక్కగా తీర్చిదిద్దిన వారి తల్లి తండ్రులు, అవ్వా తాతలు, ట్రైనింగ్ ఇస్తున్న టీచర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. వీరిలో కొందరు మాట్లాడలేరు, వినలేరు, శారీరక వైకల్యం కలిగిన వారు ఉన్నారని, కాని వీరు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూసి ఎంతైనా ఉందని, దేవుడు పెట్టిన లోపాన్ని లెక్కచేయకుండా మేము ఏదో ఒకటి సాధించాలని నేర్చుకున్న విధానాన్ని చూసి గర్వపడుతున్నానన్నారు. అన్ని బాగున్నా కొందర కంటే వీరు చదువు, డ్రాయింగ్, స్పోర్ట్స్ తదితర అంశాలలో వెయ్యి రేట్లు బెటర్ అని, వీరు నేర్చునినే అంశాల్లో అభివృద్ధిలోకి రావాలని, వీరికి అవసరమైన మెడికల్, ఫిజియోథెరఫీకి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ పడుతుందన్నారు. జిల్లా ప్రజా పరిషత్ తరపున మీకు ఏమైనా అవసరమైన పక్షంలో అందుబాటులో వుంటానని, సహాయం అందిస్తానని మాట ఇస్తున్నానన్నారు. రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల, సీనియర్ సిటీజన్స్ సహాయ కార్పొరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో విభిన్న ప్రతిభావంతులు చాలా ప్రతిభ కలిగి వున్నారని, ఉద్యోగాల్లో, ఆటల పోటీలలో, సేవా కార్యక్రమాల్లో కూడా రాణిస్తున్నారన్నారు. అందుకు ఉదాహరణగా వాలంటీర్ గా సేవ కార్యక్రమాలు చేసే నన్ను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్. జగన్ మోహన్ రెడ్డి గుర్తించి ఈ స్థాయికి తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. దివ్యాంగ నిరుద్యోగ యువత వాళ్ళ కాళ్ళమీద వారు నిలబడడానికి పారదర్శకంగా, అవినీతి రహితంగా ట్రై స్కూటర్లు అందజేయడం జరిగిందన్నారు. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త మాట్లాడుతూ జిల్లాలో 24, 988 మందికి పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. చదువుకునే పిల్లలకు రూ. పది లక్షల విలువ చేసే ల్యాప్ టాప్ , టచ్ ఫోన్, ట్రై సైకిల్స్, వీల్ చైర్లు , హియరింగ్ హెడ్స్ అందజేయడం జరిగిందన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ ఒక హాస్టల్ ను నిర్వహిస్తున్నట్లు , జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన దివ్యాంగులకు కలుగజేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘ సభ్యులు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల హక్కులు, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించి వాటిని ఉపయోగించుకునే అంశాలపై అవగాహన కల్పించారు. తొలుత దివ్యాంగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సభా కార్యక్రమం అనంతరం దివ్యాంగా బాలబాలికల పోటీలను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 3, 2023 దివ్యాంగుల హక్కుల చట్టం 2016 పై రూపొందించిన పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కె.స్వాతి, సమగ్ర శిక్ష ఏపిడి విజయ లక్ష్మీ, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పరమేశ్వర రెడ్డి, శారీరక లోపం, దృష్టి లోపం, వినికిడి లోపం గల విభిన్న ప్రతిభావంతుల సంఘాల జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, స్వచ్ఛంధ సేవ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుఫాన్ పట్ల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయం, గుంటూరు కంట్రోల్ రూమ్ నెంబరును వెల్లడించారు. 0863-2234014నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువులు, కాలువలకు గండ్లు పడే అవకాశం ఉండొచ్చు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం. ప్రజలు, రైతులు వారికి సంబంధించిన పంటలు, ధాన్యము , పశు సంపదను సురక్షితంగా కాపాడుకునే చర్యలు చేపట్టాలి. సూచించారు. అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నెంబరుకు ఫోన్ చేసి తక్షణం సహాయం పొందవచ్చునీ జిల్లా కలెక్టర్ కార్యాలయము అధికారులు చెప్పారు.

# అధికారమా... నువ్వెక్కడా.. ?

**గుంటూరు మేజర్ న్యూస్ :**
గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామంలో ఓ నిరుపేద గిరిజన కుటుంబం నివాసం ఉంటుంది. కుటుంబ పెద్ద మద్యానికి బానిసవ్వడంతో ఆ ఇంటి ఇల్లాలే అన్నీ తానై కుటుంబాన్ని పోషిస్తుంది. వీరికి ఓ మైనర్ కూతురు , పుట్టుక నుండే దివ్యాంగుడైన కుమారుడు వున్నారు. ఈ మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన నిందితుడు ప్రేమ పేరుతో వెంటబడ్డాడు. లైంగిక వేధింపులకు గురిచేశాడు. ఇందుకు నిరాకరించిన బాలిక పై కక్ష్య గట్టి సెల్ ఫోన్ లో, సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు , సందేశాలు పంపి మానసికంగా హింసించాడు. అగ్రవర్ణ భావజాలం నెత్తికెక్కిన నిందితుడి వేధింపులు శృతిమించడంతో ఆ అమాయక గిరిజన బాలిక గడ్డి మందు తాగింది. ఆసుపత్రిలో పది రోజులు మృత్యువుతో పోరాడి తనువుచాలించింది. బాలిక ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్న క్రమంలోనే స్థానిక న్యాయమూర్తికి ఇచ్చిన మరణ వాంగ్మూలం (డైయింగ్ డిక్లరేషన్) లో నిందితుడి వేధింపుల గురించి వివరించింది. మరణ వాంగ్మూలం (డి డి) ఆధారంగా అబెట్మెంట్ ఆఫ్ సూసైడ్ (ఆత్మహత్యకు ప్రోత్సహించడం) సెక్షన్ 306 ను ఎఫ్ ఐ ఆర్ లో అదనంగా జోడించారు. కాగా, ఎస్సి ఎస్టీ, పోక్సో చట్ట ప్రకారం బాధిత కుటుంబానికి నష్ట పరిహారం అందలేదు. ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు ఆ కుటుంబాన్ని కనీసం పరామర్శించ లేదు.

**స్పందించని జిల్లా యంత్రాంగం :-**
ఎస్సి ఎస్టీ ( ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ ) యాక్ట్ కింద బాధిత కుటుంబాలకు పరిహారం కల్పించేందుకు వివిధ రకాల మార్గదర్శకాలు నిర్ధారిస్తూ ప్రభుత్వం జీవో నం - 95 విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం బాధితులకు మరణం సంభవిస్తే రూ,8.25 లక్షలు పరిహారం కింద బాధిత కుటుంబానికి చెల్లించాల్సి వుంటుంది. ఈ పరిహారంలో మరణించిన వ్యక్తికి పోస్ట్ మార్టం అయిన వెంటనే 50 శాతం, కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేసిన వెంటనే మిగిలిన 50 శాతం బాధిత కుటుంబానికి చెల్లించాలి. మరణించిన వ్యక్తి పై ఎవరైనా ఆధారపడి ఉంటే నెలకు రూ.5 వేలు పెన్షన్, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం , వ్యవసాయ భూమి, నివాస గృహం కల్పించాలి .మూడు నెలల వరకు కుటుంబానికి సరిపడా నిత్యావసర సరుకులు, చదువుకునే పిల్లలు ఉంటే డిగ్రీ పూర్తయ్యే వరకు వారి విద్యకు అయ్యే ఖర్చు పూర్తిగా ప్రభుత్వమే భరించాలి. బాధిత కుటుంబానికి అగ్రవర్ణాల నుండి స్థానిక పోలీసులు రక్షణ కల్పించాలి. కాగా, చిలువూరు గిరిజన బాలిక మృతి ఘటన జరిగి నెలన్నర గడుస్తున్నా జిల్లా యంత్రాంగం ఎటువంటి పరిహారం బాధిత కుటుంబానికి అందించక పోవడం శోచనీయం. మీడియాలో కథనాలు , రాజకీయ రగడ జరిగేతేనే తప్పా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం.

**గతంలో అదే దుగ్గిరాలలో రచ్చ చేసిన టీడీపీ**
గతంలో ఇదే దుగ్గిరాల మండలం తుమ్మపూడిలో జరిగిన హత్యాచార ఘటనలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటన రాజకీయ రంగు పులుముకుంది. నారా లోకేష్ హతురాలు తిరుపతమ్మ మృతదేహానికి నివాళులర్పించే క్రమంలో వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య హోరా హోరీగా రాళ్ళ దాడి జరిగి ఉద్రిక్తతలకు దారితీసింది. ఆనాడు మృతి చెందిన తిరుపతమ్మ మృతదేహానికి రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత, మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. కాగా , నిందితుడు టీడీపీకి అండగా నిలిచే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అనుకున్నారో లేక మరే కారణమో తెలియదు కానీ అదే దుగ్గిరాల మండలంలో గిరిజన బాలిక మృతి ఘటనలో ఇటు ప్రతిపక్షం అటు పాలక పక్షం స్పందించక పోవడం గమనార్హం .



గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరులో గిరిజన మైనర్ బాలిక లైంగిక వేధింపులకు తాళలేక ఆత్మహత్య చేసుకుంది. నిందితుడు టీడీపీకి అండగా నిలిచే అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి. నేరం జరిగి నెలన్నర గడుస్తున్నా ప్రభుత్వం నుండి కనీస స్పందన లేదు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి ఇంతవరకు ఎటువంటి ఆర్థిక సాయం అందకపోవడం శోచనీయం. జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, డిఆర్వో, ఆర్డీఓ సదరు బాధిత గిరిజన బాలిక కుటుంబాన్ని పరామర్శించక పోవడం బాధాకరం. ఇటువంటి కేసుల్లో బాధిత కుటుంబానికి మూడు నెలలకు సరిపోయే నిత్యావసరాలు, ఎఫ్ ఐ ఆర్ నమోదైన ఏడు రోజుల్లో రూ.4 లక్షలు, కోర్టులో చార్జ్ షీట్ వేశాక రూ,4.25 లక్షలు అధికారులు బాధిత కుటుంబానికి చెల్లించాలి. 5 ఎకరాల మెట్ట లేక 2 ఎకరాల మాగాణి వ్యవసాయ భూమి, నివాస గృహం కల్పించాలి. పెన్షన్ ,ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. కానీ ఎటువంటి సదుపాయాలు జిల్లా అధికారులు బాధిత కుటుంబానికి అందించలేదు. అధికారుల అలసత్వం కారణంగా గిరిజన సమాజానికి న్యాయం జరగడం లేదు. ఆర్టీఐ యాక్ట్ ద్వారా అనేక పర్యాయాలు జిల్లా అధికారులకు సమాచారం అందించిన స్పందించడం లేదు. జిల్లా యంత్రాంగం తీరును నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్ టి ఎఫ్) జిల్లా గౌరవ అధ్యక్షుడిగా తీవ్రంగా ఖండిస్తున్నాను. ఎస్సి, ఎస్టీ చట్టాల పై అధికారులకు కనీస అవగాహన లేదు. గిరిజన సంఘాలకు న్యాయ సలహాదారునిగా బాధిత కుటుంబానికి చట్ట ప్రకారం పరిహారం అందే వరకు న్యాయ పోరాటం చేస్తాను.

**ఎం. వెంకటేశ్వర్లు , ఎఎస్పీ (రిటైర్డ్), అడ్వకేట్ (ఏపీ హైకోర్టు)**
**లీగల్ అడ్వైజర్ ,డిస్ట్రిక్ ప్రెసిడెంట్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ( ఎన్ టి ఎఫ్)**

# తెలంగాణా ఫలితాలతో.. ప్రజలు మార్పు కోరుంటున్నారా..!?

- **టీఎస్‌లో కాంగ్రెస్ గెలుపుతో ఆంధ్రలో జీవం**
- **ఆనందంలో టిడిపి, కాంగ్రెస్**
- **అధికారం మాదే అంటోన్న టిడిపి కూటమి**
- **తెలంగాణాలో కనబడని జనసేన ప్రభావం**
- **సంక్షేమం,అభివృద్ధితో మళ్ళీ మేమే అంటోన్న వైసిపి**
- **తెలంగాణ ఎన్నికల ఫలితాలపై చర్చోపచర్చలు**

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**
తెలంగాణా ఫలితాలు ఆంధ్రలో తీవ్ర చర్చలకు దారి తీస్తోంది. అక్కడ అధికార బీఆర్ఎస్ వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించారు. (జలు మార్పు కోరుకుంటున్నట్లు స్పష్టమైన తరుణంలో రానున్న కాలంలో కూడా ఇదే జరుగుతుందన్న భావన వ్యక్తమవుతోంది. ఈ నేపధ్యంలో ఆంధ్రలో కూడా ఇవే పరిణామాలు చోటు చేసుకునే అవకాశం ఉంటుందా అన్న కోణంలో చర్చ జరుతోంది. అయితే జనసేన, టిడిపి కూటమిపై కూడా భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. తెలంగాణాలో బిజేపి, జనసేన కూటమి పోటీ చేసిన నేపధ్యంలో ఎక్కడ కూడా జనసేన ప్రభావం అంతగా లేదనే చెప్పాలి. ఈ నేపధ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా జనసేన ప్రభావం ఇదే విధంగా ఉంటుందా..?అన్న కోణంలో చర్చ జరుగతోంది. అయితే సామాజిక పరంగా ఆంధ్రలో జనసేన ప్రభావం అధికంగా ఉంటుందన్న వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి. ఇదిఇలావుండగా, పార్టీల పరిస్థితిపై చర్చ జరిగినప్పుడు అనేక భిన్న వాదనలు వినిపిస్తున్నారు. ఈవిషయంలో టిడిపి వ్యూహాత్మక రాజకీయాలు చేసినట్లుగా చెపుతున్నారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమిలో భాగమైన నేపధ్యంలో అక్కడి ప్రజలు కూటమిని తిరస్కరించిన విషయం విధితమే. ఈ నేపధ్యంలో గత ఎన్నికల్లో జరిగిన తప్పును మళ్ళీ చేయకూడదని, అసలు పోటీ చేయకుండా పరోక్షంగా కాంగ్రెస్‌కు ఇంటర్నల్ సపోర్టు ఇస్తే బాగుంటుందన్న వ్యూహాత్మక నిర్ణయంలో భాగంగా చేసిన యోచన తెలంగాణాలో కాంగ్రెస్ గెలుపులో ఇంటర్నల్‌గా టిడిపి కీలక భూమిక పోషించిదని చెప్పవచ్చు. అదే విధంగా కాంగ్రెస్ గెలిస్తే రేవంత్ రెడ్డి తెలంగాణా సీఎం అయితే రానున్న ఎన్నికల్లో ఏ విధంగా వ్యవహరించాలో ముందుగానే వ్యూహం పన్నిన టిడిపి అధినేత చంద్రబాబు వైసిపి ఓటమికి అనేక చర్యలు తీసుకోవచ్చన్న భావన వ్యక్తమవుతోంది. ఇదిఇలావుండగా, కర్ణాటక ఎన్నికల ్రభావం కూడా తెలంగాణాలో పనిచేసినట్లుగా భావిస్తున్నారు. ఏది ఏమైనా జరుగతోన్న రాజకీయాల ప్రభావం ఆంన్రధ ఎన్నికలపై పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తెలంగాణాలో కాంగ్రెస్ గెలుపు ఆంధ్ర కాంగ్రెస్ కు జీవం పోస్తుందా..? రెండు రాష్రాలను విడగొట్టిన కాంగ్రెస్‌ను ఆంధ్ర ప్రజలు వ్యతిరేకించిన నేపధ్యంలో ఇప్పటి వరకు ఆంధ్రలో జీవం లేని కాంగ్రెస్‌కు తెలంగాణా విజయం ఆంధ్రలో కాంగ్రెస్‌కు జీవం వస్తుందా అన్న భావన వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు ఆంధ్రలో ఉనికి కూడా లేని కాంగ్రెస్ తెలంగాణా గెలుపుతో మంచి ఊపుమీద ఉంది. ఈమేరకు ఇప్పటికీ కాంగ్రెస్‌ను నమ్ముకుని ఉన్న నేతలు తెలంగాణా కాంగ్రెస్ గెలవడంతో పండుగ చేసుకున్నారు. కొందరు నేతలు టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేస్తుండగా, కొందరు కాంగ్రెస్ నేతలు స్థబ్దుగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులను తట్టి లేపుతున్నారు.

**అధికారం మాదే అంటోన్న టిడిపి:**
రానున్న ఎన్ని కల్లో అధికారం మాదేనని టిడిపి నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటక, తెలంగాణాలో అధికార మార్పు ఏ విధంగా జరిగిందో అదే విధంగా ఆంధ్రలో కూడా అదే జరుగతుందని ప్రతిపక్షాలు వ్యాఖ్యానిస్తున్నాయి. మార్పు మొదలైందని వైసిపి ప్రజలు ఓటమి పాలు చేయడం ఖాయమని టిడిపి నేతలు భావిస్తున్నారు. అయితే తెంగానాలో జరిగే రాజకీయాలు ఆంధ్రలో లేవని ఇక్కడ ప్రజలు స్పష్టమైన మెజారీటితో వైసిపి మళ్ళీ అధికారంలోకి రావటం ఖాయమని వైసిపి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్: శివశంకర్ లోతేటి



నరసరావుపేట (మేజర్ న్యూస్): బూత్ లెవెల్ ఆఫీసర్ల స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా ఆదివారం పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి నరసరావుపేట మండలంలోని ములకలురు, ఇస్సాపాలెం ప్రాంతాలలో పర్యటించారు, ఈ సందర్భంగా ములకలూరులోని పోలింగ్ బూత్ నెంబర్ 76,77,78 ఇస్సాపాలెం గ్రామంలోని 83, 84,85 పోలింగ్ బూత్‌లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. బూత్‌లెవల్ అధికారులతో వివరాల అడిగి తెలుసుకుని తగు సూచనలు అందించారు, అనంతరం 18 నుండి 19 సంవత్సరాలు పూర్తయిన వారికి ఫామ్ 16 అప్లికేషన్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ రమణా నాయక్, బూత్ లెవెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక వనసమారాధన కార్యక్రమంలో డా॥చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో స్థానిక ఎస్.ఎస్.ఎన్ కాలేజీలో ఆర్యవైశ్యుల కార్తీక వన సమారాధనలో ఆదివారం నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డా॥చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తీకమాసంలో అందరూ కలిసి కార్తీక వనసమారాధన కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో అంధకారంలో రాష్ట్ర భవిష్యత్తు:జీ.వి



వినుకొండ, మేజర్‌న్యూస్: సైకో పాలనలో రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలో నెట్టివేయబడిందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు ధ్వజమెత్తారు. చంద్రబాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం వినుకొండ పట్టణంలోని 29వ వార్డులో పట్టణ పార్టీఅధ్యక్షులు ఆయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించగా జీ.విఆంజనేయులు హాజరై టిడిపి మినీ మ్యానిఫెస్టోను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేందుకు చంద్రబాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. జనసేనా పార్టీ నియోజక వర్గం సమన్వయకర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్ పాల్గొన్నారు.అభివృద్ధి చేతకాని అసమర్థ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు వినుకొండ ప్రజలను మోసం చేసేందుకు పచ్చి అబద్ధాలు ఆడుతు న్నాడని స్పష్టం చేశారు. పట్టణానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారానికై ప్రభుత్వం నుండి 161 కోట్లు నిధులు తెస్తే పథకం పూర్తి చేయటం చేతగాని ఎమ్మెల్యే 50లక్షలతో నీటి సమస్యను పరిష్కరించాలంటూ మురికి తీరుస్తూ డాంబికాలు పలకటం సిగ్గుచేటు అన్నారు. శ్రీరామలింగేశ్వర స్వామి కొండకు ఘాట్ రోడ్డు నిర్మాణం ప్రారం భించింది మేమేనని, తిమ్మాయపాలెం రోడ్డులో సిసి రోడ్డు, కాల్వకట్టపై ఇరువైపులా సిసి రోడ్లు, వందల కోట్లు విలువచేసే ఎన్.ఎస్.పి స్థలాన్ని మున్సిపల్ అభివృద్ధికి బదలాయింపు, 11 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకు నిర్మాణం ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది టిడిపి ప్రభుత్వ హయాంలోనేనని జీవి స్పష్టం చేశారు. మేము తెచ్చిన నిధులతో మిగిలిన పనులు చేస్తూ అన్ని తానే చేశానంటూ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ప్రచారం చేసుకుంటూ ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. నాలుగున్నర ఏళ్లలో నిధులు తెచ్చి ఉంటే పథకం పేరుతో సహా ప్రజల ముందు ఉంచవచ్చు కదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకుల రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీం ఖాన్, క్లస్టర్ ఇంచార్జి సౌదాగర్ జానీ భాష, యూనిట్ ఇన్చార్జి గంధం సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జ్, పివి సురేష్ బాబు,వాసిరెడ్డి లింగమూర్తి, పట్టణ పార్టీ కార్యదర్శి పువ్వాడ కృష్ణ, జిమ్ జానీ,తూమాటి కాశి,వార్డు ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ,జనసేన నాయకులు నక్క రమణరావు, కామిశెట్టి కిషోర్, పఠాన్ యూసుఫ్, తెల్ల మేకల రమణారావు, మరియు టిడిపి నేతలు రాజేంద్ర నాయక్, రమణయ్య, పొట్లపాడు సాయిబా, గుంజి కాలింగ్ రాజు, కుంచాల నాగరాజు,తెలుగుదేశం పార్టీ మహిళానాయకులు ముప్పూరి చౌడమ్మ, అన్నపూర్ణ, కోటమ్మ, బొట్లగుంట లక్ష్మి, బసవమ్మ, శివకుమారి పలువురు టీడీపీ/జనసెన నాయకులు,మహిళలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రంధం బ్రదర్స్ అధ్వర్యంలో వైసీపీ నుండి టిడిపిలో చేరిక

పట్టణంలోని 29వ వార్డు టిడిపి నేత గ్రంధం సుబ్బారావు అధ్వర్యంలో వైసీపీకి చెందిన జవ్వన బోయిన ప్రసాద్, గాజుల శెట్టి, జల్ది రవి, పప్పూరి ఆంజనేయులు, షేక్ నాయబ్ రసూల్, షేక్ ఫాతిమా, దాసరి వీరాంజనేయులు, తుంగ పుల్లయ్య, దాసరి శ్రీను, జంపకాణాల నవిన్ కుటుంబాలు వైసీపీని వీడి శనివారం రాత్రి పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమక్షంలో టిడిపిలో చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి తమ అండ దండలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు.

# పలు కార్యక్రమాల్లో వెంకటరామిరెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వైఎస్ఆర్సిపి యువజన విభాగం జోనల్ ఇంచార్జ్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా నరిశెట్టి కళ్యాణ మండపంలో విశ్వబ్రాహ్మణ కార్తిక వనసమారాధన, మరకత లింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన రజక సంఘం కార్తీకవన సమారాధన కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం అనారోగ్య కారణాలతో మృతిచెందిన నాగేండ్ల ఆనందరావు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి మట్టి ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఎన్నికల అధికారికి బ్రహ్మారెడ్డి వినతి

రెంటచింతల మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన రెంటచింతల లోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఎన్నికల సూపర్వైజర్ మౌనికకు వినతి పత్రం అందజేశారు. తెలుగుదేశం పార్టీ మా చర్ల నియోజవర్గ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఓటు నమోదు ఎన్నికల అధికారులు నిబంధనలు పాటించాలని కోరారు, ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓట్లు తొలగించాలని ఒకే వ్యక్తికి రెండు ఓట్లు చోట్ల లేకుండా చూడాలని ఫామ్ సెవెన్ వెనుకలు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం జెట్టిపాలెం మున్నా ప్రభురాజు ముత్తయ్య నివాసంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు, మల్లవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ బాలునాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చారు, వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, నారాయణపురం శ్రీనివాసరావు, సుమంత్ రెడ్డి, నరసింహారావు, రామకృష్ణ, నాగయ్య, అబ్బి రెడ్డి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్‌కు ముందుంది ముసళ్ల పండగ: మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: నాలుగున్నరేళ్లుగా ఇష్టారాజ్యంగా చెలరేగుతున్న సీఎం జగన్‌కు ముందుంది ముసళ్ల పండగ అన్నారు. మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. తెలుగుదేశం - జనసేన కూటమి ప్రకటన, లోకేశ్ యువగళం పాదయాత్రతోనే మతి స్థిమితం కోల్పోయిన జగన్‌కు క్రమంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు మింగుడు పడడం లేదని ప్రత్తిపాటి అన్నారు. ఇప్పటికే జగన్ ఓటమి ఖాయమైందని, ఇంతకాలంగా తెలుగుదేశం పార్టీ, తెదేపా నాయకులు చంద్రబాబును ఎంత వేధించారో, అంతకుఅంత మూల్యం చెల్లించుకోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన వైకాపా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పిఠాపురం నియోజకవర్గం యండపల్లి జంక్షన్‌లోని శిబిరం నుంచి 216వ రోజు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ప్రారంభమైంది. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ జోన్-2 ఇన్‌ఛార్జిగా ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఉప్పాడలో లోకేశ్‌తో కలిసి పాదయాత్రలో నడిచారు. యాత్రరూట్, ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. కొత్తపల్లి నంది విగ్రహం వద్ద నాయీబ్రాహ్మణులు, ఉప్పాడ ప్రధాన సెంటర్‌లో చేనేత కార్మికులతో లోకేశ్ సమావేశ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగానే అమీనాబాదు సెంటర్, మూలపేట సెంటర్‌లో మత్స్యకారులతో లోకేశ్ సమావేశమయ్యారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం పొన్నాడ పంచాయతీ శీలంవారిపాకలు జంక్షన్‌లో జరిగిన దళిత గళం సభ ఏర్పాట్లను ప్రత్తిపాటి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రత్తి పాటి వైకాపా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో భరించలేం జగన్..బైబై జగన్ అంటున్నారన్నారు. శిశుపాలుడు వంద తప్పులు చేస్తే.. జగన్ వేల కొద్దీ తప్పులు చేశారని ఆయన మండిపడ్డారు. తెదేపా, జనసేన ఐక్య పోరాటంతో జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడతామని ప్రత్తిపాటి ప్రకటించారు.

## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యరమల రామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. పార్టీ శ్రేణులు బాణా సంచా కాల్చి సంబరం జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఇదే ఉత్సాహంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జివి సత్యనారాయణ, చిమాటా వెంకటేస్వర్లు, షైక్ బాబీ,వంగపాటి నాగరాజు, ఫుల్లారెడ్డి, నాయక్, ఏసు, రాగిడి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి విజయోత్సవ సభ



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ తెలంగాణా మినహా మిగిలిన రాయాత్రాలలో విజయఢంకా మ్రోగించిన సందర్భంగా స్థానిక బిజెపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు. నరసరావుపేట సెంటర్లో విజయోత్సవ సభ. నిర్వహించారు. ఇందులో భాగంగా స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో. నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామి రెడ్డి, కో కన్వీనర్ యం. నాగేశ్వరరావు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరాంకుసం శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కస్తూరి వెంకటేశ్వర్లు. టౌన్ అధ్యక్షుడు పొత్తూరి బ్రహ్మానందం రూరల్ మండలం అధ్యక్షులు గోరంట్ల పిచ్చయ్య. కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు వేగేస్ని అంజిరాజు, యువ మోర్చ నాయకులు పులిగుజ్జు మహేష్. మాజీ అధ్యక్షులు పూర్ణచంద్రరావు. ఓబిసి జిల్లా నాయకులు ఆదిమూలం గురుస్వామి. జాన్ మత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ శకం మొదలైంది - రాజధాని లో కాంగ్రెస్ నేతల సంబరాలు



తుళ్లూరు మేజర్ న్యూస్..తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ శకం మొదలైందని తాడికొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిలకా విజయ్ కుమార్ పేర్కొన్నారు తెలంగాణ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రభుత్వాలను ఎన్నుకుంటే వారు వారి స్వార్థం కోసం ధనార్జనే లక్ష్యంగా ప్రజలతో పాటు ప్రతిపక్షాలను కూడా అనేక రకాలుగా ఇబ్బంది పెట్టినందువల్లే తగిన గుణపాఠం తెలంగాణలో జరిగిందని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో కూడా ఇదే జరగబోతుందని విజయ్ అన్నారు బడుగు బలహీన వర్గాలు ముస్లిం మైనార్టీ వర్గాలు రైతులు యువత నిరుద్యోగులు ప్రజానీకం అంత కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని మరోసారి రుజువైందన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరంకుశ పాలనను మానుకోవాలని హితవు పలికారు ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కీలక భూమిక పోషిస్తుందని అన్నారు ఈ రాష్ట్రానికి అమరావతి తో పాటు పోలవరం ప్రత్యేక హోదా విశాఖ స్టీల్ ప్లాంట్ తో పాటు కాంగ్రెస్ మేనిఫెస్టోని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు ఈ సందర్భంగా తుళ్లూరులో మరియు రాయపూడి లో బాణాసంచా పేల్చి కాంగ్రెస్ శ్రేణులకు ప్రజలకు మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమంలో అమరావతి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కొమ్మినేని సురేష్ బాబు తుళ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పువ్వాడ సాంబశివరావు జిల్లా కార్యదర్శి వెలగలేటి కోటేసు అడుసుమల్లి శ్రీనివాసరావు అడుసుమల్లి వెంకటేశ్వరరావు బాలకృష్ణ షేక్ బాషా పటాన్ నాగుల్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాయి : హెనీ క్రిస్టినా



తాడికొండ మేజర్ న్యూస్: రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాయని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెరహెని క్రిస్టిన పేర్కొన్నారు ఫిరంగిపురంలో ఆదివారం రెండు గ్రామ సచివాలయాలు రైతు భరోసా కేంద్రం డాక్టర్ వైఎస్ఆర్ వెల్నెస్ సెంటర్ను తాటికొండ నియోజకవర్గం సమన్వయ కర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి లతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం లో అందరికీ సమన్యాయం జరిగిందన్నారు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో కులం మతం ప్రాంతం వర్గం పార్టీలు అనే బేధం లేకుండా అందరికీ లబ్ధి చేకూర్చారని చెప్పారు ఇచ్చిన మాటను తప్పకుండా అన్ని వాగ్దానాలు అమలు చేయడమే కాకుండా ఇవ్వని వాగ్దానాలను కూడా అమలు చేశారని చెప్పారు ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు సచివాలయ వ్యవస్థ ద్వారా ఏది కావాలన్నా ప్రజలకు అందుబాటులోకి వచ్చింది అన్నారు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా తమకు కావలసిన పనులను సచివాలయాల ద్వారా జరుగుతున్నాయన్నారు ఇటువంటి పాలనను దేశంలో ఈ రాష్ట్రంలో కూడా జరగటం లేదన్నారు కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# దేశభక్తిని ప్రభోదించే పోటీలు "సంస్కార భారతి" నిర్వహించడం అభినందనీయం : సి.హెచ్.మస్తానయ్య



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: చిన్ననాటి నుంచే చిన్నారుల్లో దేశభక్తి,సంప్రదాయ అలవాట్లను ప్రోత్సహించేందుకు సంస్కారభారతి ప్రతిఏటా నిర్వహిస్తున్న పోటీలు 3వ ఆదివారం బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ శ్రీ పద్మావతి కల్యాణమం డపం వేదికపై సందడిగా జరిగాయి. సంస్కార భారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర బాబు, కార్యవర్గ సభ్యులు పర్య వేక్షణలో విద్యార్థిని విద్యార్థులకు 1వ తరగతి నుండి పదవతరగతి వరకు సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో విద్యార్థులకు గుంద్రని చేతి వ్రాత, ఇంద్రజాలం,దేశ భక్తి బృంద గీతాల పోటీలను నిర్వహిం చారు. తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షులు సి. హెచ్. మస్తానయ్య జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులకు సంప్రదా య కళలపై అవగాహన కల్పిస్తూ,దేశ భక్తి కలిగించే పోటీలను జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న సంస్థ అధ్య క్షులు,కార్యవర్గసభ్యులను అభినందించారు.తొలుత విద్యార్థిని విద్యార్థుల వందేమాతరం ప్రార్ధన గీతంతో పోటీలను ప్రారంభించారు. సభా కార్యక్ర మంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు చరిత్ర,పెద్దల పట్ల గౌరవాన్ని కలిగించే సందేశా లను విశ్లేషాత్మకంగా సందేశాలను అందించారు. ఉత్సాహంగాపోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఆలయ పాలకమండలి వారు స్వామి వారి ప్రసాదాలను, దాతలు అల్పాహారాన్ని అందించారు.

# నిర్దేశించిన సమయంలో పోలింగ్ బూత్ లో ఉండాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఓటర్ల స్పెషల్ క్యాంపెయిన్ డేస్ల్లో బిఎల్ఓలు పోలింగ్ బూత్ ల్లో నిర్దేశిత సమయం ఉండి ఓటర్లకు అవసరమైన దరఖా స్తులు అందించడం, వారి నుండి తగిన వివరాలు పూర్తిచేసిన దరఖాస్తులు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్, తూర్పు ఈ.ఆర్.ఓ. కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శనివారం గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని 532 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ లను కమిషనర్, ఏఈఆర్ఓలు పరిశీలించారు. స్పెషల్ క్యాంపెయిన్ డేస్ లో కమిషనర్ బొంగరాలబీడు లూర్దు స్కూల్, కొత్తపేట ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్ లలోని పోలింగ్ బూత్ ల్లో బిఎల్ఓల పనితీరుని ఆకస్మిక తనిఖీ చేసి, రిజిస్టర్లు, గుర్తింపు కార్డ్ లు, దరఖాస్తులను పరిశీలించారు. ఇండియన్ స్ప్రింగ్ స్కూల్ 108 నంబర్ పోలింగ్ బూత్ బిఎల్ఓ ఎన్.సంగీతరావు బిఎల్ఓ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడం పై షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఏఈఆర్ఓని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ నియోజకవర్గా లలోని పోలింగ్ బూత్ ల్లో శని, ఆదివారాల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ జరుగుతాయన్నారు. ఇందులో భాగంగా బిఎల్ఓలు ఓటర్ల జాబితా, వివిధ ఫారాలతో అందుబాటులో ఉండాలని, ఎక్కడైనా బిఎల్ఓలు నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సూపర్వైజరి అధికారులు తమ పరిధిలోని బిఎల్ఓల హాజరు, పనితీరును పర్యవేక్షణ చేయాలని, పనితీరు సరిగా లేని బిఎల్ఓల పై చర్యలకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఏఈఆర్ఓలు రెండు రోజులు కొన్ని పోలింగ్ బూత్ లను ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. ఓటు కల్గిన ప్రతి ఒక్క రూ ఓటర్ల జాబితాలో తమ ఓటు ఉన్నది, లేనిదీ స్వయంగా పరిశీలించుకోవాలని, ఓటర్ కార్డ్ లో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే సంబం దిత బిఎల్ఓకి నిబంధనల మేరకు తగిన ఆధారాల తో దరఖాస్తు పూర్తిచేసి అందించాలని తెలిపారు. క్యాంప్ ల్లో ప్రజల నుండి నూతన ఓటు కై దరఖాస్తులు, ఓటర్ కార్డ్ లో చిరునామా, పేరు, పుట్టిన తేది తదితర మార్పుల కై అర్జీలు తీసు కోవడం జరుగుతుందన్నారు. జనవరి 5 న ఓటర్ల తుది జాబితా విడుదలకు ఎన్నికల సంఘం గడవు ప్రకటించినందున, ఓటర్ల జాబితా ముసాయిదా సవరణకు ఇదే ఆఖరి అవకాశమని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓ బి.శ్రీనివాసరావు, సూపర్వైజరి అధికా రులు సేతుబాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాత విరాళం1,00,116/రూపాయలు



దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిధిలోని కంఠం రాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాత లక్ష 116 రూపాయలు విరాళం అందజేశారు. ఆదివారం అమ్మవారిని దర్శించుకున్న తాడేపల్లి వాస్తవ్యులు మడితాటి శ్రీధర్ రెడ్డి ప్రశాంతి దంపతులు విరాళమును అందజేసినట్లు ఆలయ ఈవో డిసిహెచ్ రెడ్డి తెలిపారు. శ్రీధర్ రెడ్డి ప్రశాంతి దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో డి సి హెచ్ రెడ్డి, ఫౌండర్ ట్రస్ట్ దేవ భక్తుని రంగ ప్రసాద్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి - అథ్లెటిక్స్ కోచ్ సత్యనారాయణ




మంగళగిరి మేజర్ న్యూస్: చినకాకాని ఎన్నారై జంక్షన్ లోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం మంగళగిరి విజేత స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశానికి అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, అథ్లెటిక్స్ కోచ్ పీవీఎస్బీ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ యువత క్రీడల యందు ఆసక్తి పెంపొందించుకొని మంచి క్రీడాకారులుగా రానించాలన్నారు. అసోసియేషన్ ప్రతి ఏడాది మూడు మెడికల్ క్యాంపులు, రెండు స్పోర్ట్స్ మీట్స్, విజేత రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలో మంచి గ్రౌండ్ పరిశీలించి ఆ గ్రౌండ్లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆసక్తి గల వారికి వ్యాయామంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం అసోసియేషన్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న నలుగురు క్రీడాకారులను, క్రీడాకారులుగా ఉండి తమ కుమారులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న మరో నలుగురు క్రీడాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి షేక్ ఖలీల్, అసోసియేషన్ కార్యదర్శి ఐ వెంకట్రావు, ప్రతినిధులు ఎం శ్రీనివాసరావు, బాపూజీ, గద్దె శ్రీను, బాజీ ఖాన్, షేక్ ఖాజావలి, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ తోనే అన్ని వర్గాలకు సమన్యాయం...కత్తెర



తాడికొండ మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు న్యాయం చేశారని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సురేష్ కుమార్ చెప్పారు ఆదివారం తాడికొండలో జరిగిన రజకుల కార్తీక వన సమారాధనలు ఆయన పాల్గొని మాట్లాడారు రజకుల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఎంతో పాటుపడుతున్నారని చెప్పారు ఏవైనా సమస్యలు ఉంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు రజకులు పార్టీకి అండగా నిలబడ్డారని చెప్పారు ఈ కార్యక్రమంలో పాల్గొనటం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు ఈ సందర్భంగా డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ ను రజక నాయకులు శాలువా కప్పి అభినందించారు

## రాజధానిలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు




తుళ్లూరు మేజర్ న్యూస్ : తెలంగాణలో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించినందుకు రాజధాని అమరావతిలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించింది ఆదివారం తుళ్లూరు సినిమా హాల్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని రామాంజనేయులు రాష్ట్ర ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ మెండెం కోటేశ్వరరావు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి మిఠాయిలు పెంచారు అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విరుద్ధ పాలన కొనసాగించేవారికి ఇదేవిధంగా ప్రజలు బుద్ధి చెబుతారని ఆంధ్ర ప్రదేశ్ లో కూడా అదే విధంగా శాస్తి జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాద రాజు పల్లి చందద్రావు కొల్లా బాబు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జి ఎం సి కౌన్సిల్ హాలులో నేడు స్పందన



గుంటూరు, మేజర్ న్యూస్ : సోమవారం స్పందన డిశం బర్ 4వ తేది సోమవారం ప్రజల నుండి స్థానిక సమ స్యలపై అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం జరుగు తుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంట వరకు లి స్పందన కార్యక్రమం జిఎంసి కౌన్సిల్ హాల్లో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సచివాల యాల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన జరుగుతుందని, స్థానికంగా పరిష్కారం కాని సమస్యల పై కమిషనర్ కి అర్జీలు ఇవ్వవచ్చని తెలిపారు.

## గవర్నర్ కు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆదివారం ఉదయం తాడేపల్లి లోని మణిపాల్ ఆసుపత్రికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆరీఫ్ హాఫీజ్ లు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందించి శుభాభినందనలు తెలిపారు.

## అన్నమయ్య సంకీర్తన ఉచిత శిక్షణ



తెనాలి, మేజర్ న్యూస్: స్థానిక బోస్ రోడ్ లోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణం నందు శ్రీరమా సహితసత్యనారాయణ స్వామివారి మండపం నందు కొండపి వసుంధర ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తన ఉచిత శిక్షణ తరగతులు ఆదివారం నిర్వహించారు.ఈశిక్షణ కార్యక్రమంలో చిన్నారులు అందెతన్మయి, యశస్విని, మౌల్యశ్రీ, లక్కరాజు కనకదుర్గ, అందెరాజేశ్వరి, వాసవి, వినతి, లక్ష్మీ కుమారి,శిరీష,మొత్తం 40 మంది సభ్యులుఅన్నమయ్య సంకీర్తనలు శిక్షణ తీసుకున్నారు. ఈ కార్యక్రమం కేవలం అన్నమయ్య సంకీర్తన ప్రచార నిమిత్తం చేస్తున్నామని సమస్త కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు,సభ్యులు అందెబాలచంద్రమౌళి తెలియజేశారు.సమాజం హితం కొరకు అందరూ భక్తి భావంతో మెలగాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కొండపి శ్రీనివాసరావు తెలిపారు.

# మీకు రాత్రి వేళ సరిగ్గా నిద్రపట్టడం లేదా?

గుంటూరు మేజర్ న్యూస్ : మీకు రాత్రి వేళ సరిగ్గా నిద్రపట్టడం లేదా? అయితే నిద్రలేమి సమస్య దీర్ఘకాలంలో అనేక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. అయితే ఈ నిద్రలేమి సమస్యను చాలా సులువుగా పరిష్కరించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. కొన్ని రకాల ఆహార పదార్థాలు తీసుకుంటే.. కంటినిండుగా నిద్రపోవచ్చని సూచిస్తున్నారు. మరి ఆ ఆహార పదార్థాలు ఏంటో తెలుసుకుందామా?

నిద్రకు ఆహారానికి ఏమైనా సంబంధం ఉందా? మన ఆహారపు అలవాట్లతో నిద్ర లేమి సమస్యలు వస్తాయా? అంటే అవుననే చెప్పాలి. వాస్తవానికి మన ఆహారపు అలవాట్లతోనే నిద్రకు సంబంధించిన సమస్యలు తలెత్తుతాయి. సరైన నిద్ర లేకపోతే ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. నిద్ర లేమితో బాధపడే వారు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. నిద్ర-ఆహారానికి ఎంతో దగ్గర సంబంధం ఉందని, మంచి ఆహారపు అలవాట్లు ఉన్నవారు హాయిగా నిద్రపోతారని.. సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని వైద్యులు చెబుతున్నారు.

**నిద్ర లేకపోతే...**

నిద్ర సరిపోకపోతే ఎన్నో సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా కంటినిండా నిద్ర లేకపోతే డిప్రెషన్ బారిన పడే అవకాశాలు ఉన్నాయి. నిజానికి మన మెదడులోని మెలటోనిన్ అనే రసాయనం వల్ల నిద్ర వస్తుంది. ఒక వేళ ఈ మెలటోనిన్ విడుదల సరిగా లేకపోతే నిద్ర లేమి సమస్యలు వస్తాయి. దీంతో చికాకు, డిప్రెషన్, త్వరగా అలసిపోవడం, అజీర్తి లాంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే మంచి నిద్ర పట్టాలంటే కొన్ని ఆహారపు అలవాట్లు చేసుకోవాలని.. వైద్యులు సూచిస్తున్నారు.

**విశ్రాంతి అవసరం....**

రాత్రి భోజనం అవ్వగానే నిద్ర వస్తుందంటే.. మన శరీరం విశ్రాంతి కోరుకుంటోందని అర్థం. రాత్రులు సరిగ్గా నిద్రపోవాలంటే తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. మామూలుగా ఆహారం



ఎక్కువగా తీసుకుంటే నిద్ర పట్టదు అంటారు. అలాగే తక్కువగా తీసుకున్నా నిద్ర పట్టదు. అందుకే పొట్ట తేలిగ్గా ఉండేలా, సరైన పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు.

**సమస్యలు వస్తాయ్...!**

నిద్రకు భంగం కలిగితే అనేక మానసిక, శారీరక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. డిప్రెషన్, ఇన్సోమ్నియా, అజీర్తి లాంటివి వచ్చే అవకాశం ఉంది. పొట్ట ఉబ్బడం, శక్తి తగ్గిపోవడం, నీరసంగా ఉండటం, ఎక్కువగా అనారోగ్యానికి గురికావడం లాంటివి జరుగుతాయి. మంచి నిద్ర పట్టడానికి కొన్ని రకాల మంచి ఆహార పదార్థాలు తీసుకోవాలి. మెదడుకు విశ్రాంతి ఇవ్వాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. తగినంత నీరు తీసుకోవాలి. పడుకునే వాతావరణం శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. అతిగా సెల్ఫోన్ వాడకం, టీవీలు చూడడం లాంటి అలవాట్లను మానుకోవాలి. అంటే స్క్రీన్ టైమ్ తగ్గించుకోవాలి. నిద్రకు కనీసం రెండు గంటల ముందు ఫోన్ చూడటం ఆపేయాలి.

**ఆ రసాయనమే కారణం...**

మెలటోనిన్ అనే రసాయనం మన స్లీప్ సైకిల్‌కు కారణమవుతుంది. మనం తీసుకునే ఆహారంతో ఈ మెలటోనిన్ రసాయనం ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసుకోవాలి. ఇందుకోసం ఓట్స్ లాంటి మంచి పోషకాహారాన్ని ఆహారంలో భాగంగా తీసుకోవాలి. అలాగే అన్ని రకాల విటమిన్స్, మినరల్స్ అందేలా సమతులాహారాన్ని మన మెనూకు జతచేసుకోవాలి.

**ఫలాలు తీసుకోవాలి...**

అరటిపండులో మెగ్నీషియం, పొటాషియం లాంటి పోషకాలు ఉంటాయి. కనుక అరటిపండు తినడం వల్ల మంచి నిద్రపడుతుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. వాల్‌నట్స్‌లో కూడా మెలటోనిన్ సమృద్ధిగా ఉంటుంది. అందుకే వాల్‌నట్స్ ఎక్కువగా తిన్నవారు హాయిగా నిద్రపోతారు. చెర్రీస్‌లో కూడా మెలటోనిన్ ఎక్కువగా ఉంటుంది. బాదంలో ఉండే హెల్దీ ఫ్యాట్, మెగ్నీషియం కూడా మంచి నిద్రకు దోహదం చేస్తాయి. గుడ్లలోని పోషక పదార్థాలు కూడా నిద్రపోయేందుకు ఉపయోగపడతాయి. అందువల్ల గుడ్లు, వాల్‌నట్స్, చెర్రీస్, బాదం మొదలైనవాటిని మన డైట్‌లో చేర్చుకుంటే మంచిది.

**పరిశోధనలు ఏం చెబుతున్నాయంటే...**

ప్రపంచంలో జరిగిన ఎన్నో పరిశోధనల్లో.. పాలు, ఓట్స్, గుడ్లు తిన్నవారు ఎక్కువగా నిద్రపోతారని తేలింది. అందుకే పడుకునే ముందు గ్లాసుడు వేడి పాలు తాగితే నిద్రాభంగం సమస్యను అధిగమించొచ్చు. భోజనం తర్వాత కాస్త మగతగాను, నిద్రపడుతున్నట్లు అనిపించడం తెలిసిందే. పాలలో ట్రిప్టో ఫార్మ్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. అందువల్ల సంతృప్తిగా నిద్రవస్తుంది.

**వీటికి దూరంగా ఉండాలి...**

చాలా మంది నిద్రపోయే ముందు చిరుతిళ్లు తింటారు. కాఫీలు, టీలు తాగుతారు. నిద్రపోయే ముందు తినడం మంచి అలవాటు కాదు. ఇలా చేయడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది. కాఫీలు, టీల్లో ఉండే కెఫిన్ వల్ల నిద్ర పట్టదు. అందుకే కాఫీలు, టీలను వీలైనంత మేర నిద్రపోయే ముందు తీసుకోకపోవడమే మంచిది. ముఖ్యంగా రాత్రిపూట ఫ్రైడ్ రైస్, బిర్యానీ లకు దూరంగా ఉండటం ఉత్తమం. సెల్ ఫోను నిద్రకు ముందు రెండు గంటల మేర దూరంగా పెట్టడం మంచిది.

**– డాక్టర్ కోలా ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ హాస్పిటల్, పెద్దపలకలూరు గుంటూరు.**

# సరైన సమయంలో పురుగు మందులు వాడాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : 'జాగో కిసాన్ జాగో' గురించి వివరిస్తూ, ఏ సి ఎఫ్ సి%×% అడ్వైజరీ కమిటీ ఛైర్మన్, ధనుకా గ్రూప్ ఛైర్మన్ ఆర్ జి అగర్వాల్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రగతిశీల రాష్ట్రంలో ఈ మొబైల్ ఆడియో వ్యాన్‌లు రైతులకు న్యాయమైన, హక్కుపై కీలకమైన అవగాహనను సమకూర్చడంలో చెప్పుకోదగ్గ పురోగతిని సూచిస్తున్నాయి. శాస్త్రవేత్తలు, నిపుణుల సూచనల మేరకు పురుగుమందుల వాడకం సరైన సమయంలో, సరైన నీటి పరిమాణం మరియు సరైన స్ప్రే సాంకేతికతతో సరైన సమయంలో వాటిని ఉపయోగించండి మరియు పంట రక్షణ రసాయనాలపై ఖర్చు చేసిన డబ్బుపై గరిష్ట ప్రయోజనం పొందడం మరియు సరైన పద్ధతిలో పురుగుమందులను కొనుగోలు చేయడం అవసరం. బిల్లులు. మార్కెట్‌లో అసాంఘిక తయారీదారులు, డీలర్లు ఉన్నారని, వాస్తవంగా రసాయనిక పురుగుమందులనే నకిలీ బయో పెస్టిసైడ్‌లను సరఫరా చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2021లో, కర్నాటక ప్రభుత్వం బయో-పెస్టిసైడ్స్ మరియు బయో-స్టిమ్యులెంట్స్ అని పిలవబడే 250 నమూనాలలో రసాయన పురుగు మందులను కలిగి ఉన్నట్లు కనుగొనబడింది. ఆశ్చర్యకరంగా, ఈ నమూనాలలో కొన్ని భారతదేశంలో



నమోదు చేయని వాటితో సహా 10-12 రసాయన పురుగుమందుల కాక్‌టెయిల్‌లుగా గుర్తించబడ్డాయి. ఈ సమస్య యొక్క పరిణామాలు వ్యవసాయ రంగంలో స్పష్టంగా కనిపించాయి, సుమారు 9 లక్షల ఎకరాల్లో మిర్చి పంటలు బ్లాక్ త్రిప్స్ కారణంగా దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో క్రాప్ లైఫ్ ఇండియా ఏర్పాటు చేసిన సమావేశంలో, తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి 2021లో మిరప పంటలపై ప్రభావం చూపి, ఆ తర్వాత వివిధ రకాలకు వ్యాపించిన బ్లాక్ త్రిప్స్ అనే పాలీఫాగస్ కీటకాల వల్ల తీవ్ర ముప్పు పొంచి ఉందని ఉద్ఘాటించారు. ఇతర పంటలు. విభిన్న పంటలకు విస్తృత వలసలను పరిగణనలోకి తీసుకుని, ఆహార భద్రతకు ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించడానికి సమర్థవంతమైన నియంత్రణ చర్యల తక్షణ అవసరాన్ని మంత్రి నిరంజన్ రెడ్డి ఎత్తిచూపారు. మంత్రి తన మామిడి తోటపై ప్రభావం చూపడానికి ఒక పదునైన ఉదాహరణను పంచు కున్నారు, ఇక్కడ బ్లాక్ త్రిప్స్ ఆదాయంలో గణనీయ మైన తగ్గుదలకు దారితీసింది. రూ.5000 ఆదాయం వచ్చినప్పటికీ. గత ఏడాది 70 లక్షల ఆదా యం రాగా, ఈ ఏడాది గణనీయంగా తగ్గి రూ. 40 లక్షలు, ఫలితంగా రూ. 30 లక్షలు. ఈ అన్య దేశ తెగులు దాడి కారణంగా రైతులు మరియు వ్యవసాయ రంగం విస్తృతంగా నష్టపోతున్నారనే దానికి ఈ వ్యక్తిగత ఉదంతం ఒక స్పష్టమైన ఉదా హరణగా పనిచేస్తుంది. రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ పరిశ్రమ యొక్క మొత్తం ఆరోగ్యం కోసం బ్లాక్ త్రిప్స్ ముట్టడిని పరిష్కరించడం మరియు నియంత్రించడం యొక్క క్లిష్టమైన ప్రాముఖ్యతను మంత్రి యొక్క సాక్ష్యం నొక్కి చెబుతుంది. నేడు, చాలా ప్రసిద్ధ కంపెనీలు తమ ఉత్పత్తులపై క్యూఆర్ కోడ్‌లను చేర్చే పద్ధతిని అవలంబించాయి. ఇది రైతులు కోడ్‌లను ఉపయోగించి వాటిని స్కాన్ చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. సమావేశంలో అభిషేక్ ధనుకా ఆల్ ఇండియా సేల్స్ హెడ్.. డాక్టర్ ఎం పరుశురామయ్య దనుకా కంపెనీ శాస్త్రవేత్త.. పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో రహస్యంగా జరుగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. చుట్టుగుంట దగ్గర్లో గల యేసుభక్త నగర్ ఒక ఇంటిలో పేకాట జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందినది. వెస్ట్ డిఎస్పి ఆదేశాల మేరకు నగరంపాలెం పోలీస్ స్టేషన్ సిఐ మల్లికార్జున పర్యవేక్షణలో ఎస్సై రోజా లత సిబ్బందితో కలిసి ఇంటి పై రైడ్ చేశారు. ఈ సందర్భంగా 9 మందిని అదుపులో తీసుకుని, 5 బైకులు, 9 ఫోన్లు, రూ.54,370 లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఓటర్లనుగుర్తించడంలో బిఎల్ఓ లు పాత్ర కీలకం: తాసిల్దార్



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పరస గ్రామంలో పోలింగ్ బూతులను పెదకూరపాడు మండల ఎమ్మార్వో జియావుల్ హక్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఓటర్ల నమోదు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాల లోని అన్ని బూతులలో బిఎల్వోలు అందుబాటులో ఉన్నారన్నారు. పరస పోలింగ్ బూత్ లో ఫామ్ 6,7,8 ఓటర్ల జాబితా వివరాలు పరిశీలించారు. ఓటర్ల నమో దు ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులు పాత్ర కీలక మైనదని బిఎల్వోలు నిబద్ధత్వ పని చేయాలని అధికా రుల పర్యవేక్షణ బూత్ లెవెల్ అధికారులపై నిరంతరం పరిశీలించడం జరుగుతుందని, రాజకీయ పార్టీల తప్పుడు ఓటర్లను ప్రోత్సహించే చర్యలు కఠినంగా ఉంటాయని, గ్రామాలలో రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా ఏమైనా అవంతరాలు ఎదురైతే ఉన్నత అధికా రులకు తెలియజేయాలి అన్నారు. పరస పోలింగ్ బూతులు లో బి ఎల్ వో లు జార్జి రామారావు పాల్గొన్నారు.

## బిజెపి విజయోత్సవ వేడుకలు

వినుకొండ, మేజర్‌న్యూస్: జరిగిన మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలఫలితాలతో లో బిజెపి భారీ మెజార్టీలో అఖండ విజయం సాధించిన సందర్భంగా వినుకొండ పట్టణంలో మార్కాపురం రోడ్డులో బిజెపి సీనియర్ నాయకులు కట్టా సుబ్బారావు ఆధ్వర్యంలో విజయోత్సవ సభ జరిపి ,కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టడమైనది బిజెపి నాలుగు రాష్ట్రాల ఎన్నికలలో మూడు రాష్ట్రాలలో ఘన విజయం సాధించి తెలంగాణలో ఆరు శాతం నుండి 16 శాతానికి ఓటింగ్ శాతం పెంచుకొని పార్టీ అభివృద్ధి చెందింది పార్టీ అభివృద్ధికి కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు కార్యక్రమంలో కట్టా సుబ్బారావు తెలిపారు . కార్యక్రమంలో అచ్యుతమూర్తి అయోధ్య మేడం పెద్ద మస్తాన్ దేశ లక్ష్మీనారాయణ గంగిశెట్టి గురు జగదీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ రిజిస్టర్లు పరిశీలించిన ఆర్డిఓ



రొంపిచర్ల, మేజర్‌న్యూస్: ఓటర్ స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి శెషి రెడ్డి ఆదివారం రొంపిచర్ల మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు, ఈ సందర్భంగా బిఎల్ఓలు వద్ద ఉన్న బిఎల్ఓ రిజిస్టర్లు తనిఖీ చేశారు, పోలింగ్ కేంద్ర నెంబర్ 5 నుండి 17వ పోలింగ్ బూత్ ల వరకు పరిశీలించారు, విప్పలరెడ్డి పాలెం గ్రామాల బిఎల్ఓస్ లు రిజిస్టర్లు పూర్తి చేసి ఉండలేదని వారిపై అసహనం వ్యక్తం చేశారు, వెంటనే పూర్తి చేయాలని తగు సూచనలు ఇచ్చి ఆదేశాలు జారీ చేశారు, ఈ కార్యక్రమంలో సంబంధిత పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ

సత్తెనపల్లి మేజర్ న్యూస్: ఎవరెన్ని కుట్రలు చేసినా కుతంత్రాలు చేసిన నమ్ముకున్న కార్యకర్తల కోసం అండగా నిలబడి అవసరమైతే ప్రాణాలు త్యాగానికైనా సిద్ధపడి ప్రజల కష్టాలు తెలుసుకున్న నాయకుడు స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరామన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామంలో ఏర్పాటు చేసిన నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని శనివారం అట్టహాసంగా యువనేత డాక్టర్ కోడెల శివరామ ప్రారంభ చేశారు చేశారు.

# ఆర్యవైశ్యులు సామాజిక అభివృద్ధికి దోహదపడాలి

**ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



నరసరావుపేట,మేజర్‌న్యూస్: ఆర్యవైశ్యులు సమిష్టిగా తమ సామాజికవర్గంతో పాటు, సామాజికాభివృద్ధికి కూడా కృషి చేయాలని ఎమ్మెల్యే డా??గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు, పట్టణంలోని స్థానిక ఎస్ ఎస్ , ఎన్ కళాశాలలో ప్రాంగణంలో ఆర్య వైశ్యుల కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారం ఉత్సాహభరితంగా సాగింది. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంత్రిక జీవనంలో కార్తీకమాసం కొత్త శోభను తీసుకువస్తుందని, ఆత్మీ యులందరు ఒకచోట చేరడం వలన బంధాలు, బాంధవ్యాలు బలపడ తాయని, ఒకరి కొకరు అన్న సందేశం చేరి మనోధైర్యం పెరుగు తుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు. ఆర్యవైశ్యులు దాతృ త్వంలో , సేవ లో ముందుం టారన్నారు. ఆర్యవైశ్యల సామా జిక వర్గానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచిం దని, తమ పార్టీలో మంత్రి పదవిని కట్టబెట్టడంతో పాటు డిప్యూటీ స్పీకర్ గా ఇచ్చి గౌరవించిందన్నారు, నియోజక వర్గంలో అభివృద్ధికే తాను ఎక్కువ నిధులు కేటాయిం చానన్నారు. పట్టణంలో పలు ఆలయాల నిర్మాణం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించినట్లు చెప్పారు, నియోజకవర్గం వాసులకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించ వచ్చన్నారు, ఆర్యవైశ్య సేవా సంఘ సంస్థలు నిర్వహించిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే గోపిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులు, పార్టీ నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, సభ్యులు, నియోజకవర్గ ఆర్యవైశ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ సేవలు సేవాస్ఫూర్తి కి నిదర్శనం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: బూర్సు గోపయ్య 19 వ వర్ధంతి సందర్భంగా వారి మనువడు బూర్సు శ్రీనివాసరావు సహకారంతో సత్తెనపల్లి రైల్వే స్టేషన్, బస్టాండ్ పరిసర ప్రాంతం లోని యాచకులకు అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎం.పి.పి తాళ్ళూరి అమర్నాధ్ మాట్లాడుతూ... సత్తెనపల్లి పట్టణ పరిసరాల లోని యాచకులకు అమ్మ చేయూత సొసైటీ ద్వారా భోజన ప్యాకెట్లను పంపిణీ చేయడం సేవాస్ఫూర్తి కి నిదర్శనం అని అన్నారు. అమ్మచేయూత సొసైటీ ద్వారా పేదమహిళలకు నిత్యావసర సరుకులు,పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తూ సొసైటీ సభ్యులు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. మునుముందు ఇలాంటి సేవాకార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. అమ్మ చేయూత చారిటబుల్ సొసైటీ కి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, సభ్యులు గుంజి విజయ్, గొట్టం వెంకటేష్, దుబాగుంట్ల జానికి రామయ్య, మల్ల వెంకటేశ్వర్లు, బూర్సు సాంబశివరావు, బెజ్జంకి లక్ష్మీ నరసింహ, విప్పర్ల కొండలు, బూర్సు గురవయ్య, సతీష్, పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ కుడి కాలువ గేట్లు మూసివేత



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి కేటాయింపుల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, నాగార్జునసాగర్ డ్యాం తెలంగాణ రాష్ట్రం మెయింటెన్స్ లో ఉంది రాష్ట్రానికి రావా ల్సిన నీటి వాటాను పంపిణీ చేయట్లేదు అని నవంబర్ 29వ తారీఖున ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ బలగాలు రాష్ట్ర సరిహద్దు అయిన 13వ గేటు వద్ద కంచవేసి రాష్ట్ర భూభాగాన్ని తమ ఆధీనంలో తీసుకొని, ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ అధికారులు, రాష్ట్ర పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో కుడి కాలువ నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటా నీటిని వదిలారు. రెండు తెలుగు రాష్ట్రాలు భారీ పోలీస్ భద్రత దళాలను మోహరించి ఉండగా రెండు రాష్ట్రాలు నీటి కేటాయి వివాదం జరిగేటట్లు ఉందని కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డు వారు ఇరు రాష్ట్రాల సిఎస్లు డీజీపీలతో వీడియో కాన్ఫ రెన్స్ సమావేశాన్ని నిర్వహించగా తెలం గాణ వారు డిసెంబర్ 6వ తేదీకి సమా వేశానికి హాజరు అవుతామని గడువు అడిగారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుడి కాలువ నుంచి నీటిని విడు దల నిలిపివేయాలని కె ఆర్ ఎం బి వారు సూచించారు. వారి సూచనలను అనుసరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనవరిలో అధికా రులు నీటి విడుదల నిన్న రాత్రి నిలిపివేసింది. కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల వివాదం జరగకుండా కేంద్ర బలగాలైన సిఆర్పిఎఫ్ భద్రతా దళాలను నాగార్జున సాగర్ డ్యాం వద్దకు పంపించడం జరిగింది ఏది ఏమైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మా రాష్ట్ర భూభాగం మా ఆధీనంలో ఉండాలని, ఏపీ రాష్ట్ర భూభాగంలో ప్రాజెక్టు మొదటిలో ఉన్న గాడ్ రూము తెలంగాణ పోలీస్ నాగార్జున సాగర్ అనే పేరును ఆంధ్రప్రదేశ్ పోలీస్ నాగార్జునసాగర్ పేరుగా మార్చారు. ప్రస్తుతానికి నాగార్జునసాగర్ డ్యాం భద్రతా దళంగా సిఆర్పిఎఫ్ దళాలు ఉంటా యన్నారు. డ్యాం మెయింటినెన్స్‌విధి విధానాల కోసం డిసెంబర్ ఆరవ తారీఖు దాకా వేచి చూడవలసిందే.

## కలసికట్టుగా పనిచేసే ఐక్యతను చాటుకోవాలి

చిలకలూరిపేట: మేజర్‌న్యూస్: కుమ్మర, శాలివాహనులు కలిసికట్టుగా పనిచేసి ఐక్యతను చాటుకోవాలని , సమస్యల పరిష్కారానికి సంఘటితం కావలని పలువురు నాయకులు పిలుపు నిచ్చారు. చిలకలూరిపేట నియోజకవర్గ శాలివాహన, కుమ్మర ప్రజాపతి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని విజ్ఞాన విహార్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో కార్తీక వన సమారాధన మహోత్సవం నిర్వహించారు. కార్తీక మాస వన సమారాధన వేడుకలా పండుగ వాతావరణంలో కొనసాగింది. నియోజకవర్గం నలుమూల నుంచి కుటుంబసభ్యులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోందని, కార్తీక మాసం లో వన భోజనాలు ఎంతో ప్రత్యేకమైనవని తెలిపారు. కులంలోని పేదవారికి విద్య, వైద్యం అందించటానికి సంఘం అండగా నిలవాలని, సామాజిక సేవలో సంఘ సభ్యులు ముందుండాలని ఆకాంక్షించారు. అంతా ఐక్యమత్యంగా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఐక్యమత్యంగా ఉంటే సమాజంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. మన హక్కులను లను కాపాడుకోవడం మనందరి బాధ్యతని గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా , సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర శ్రీనివాస్, ఏపీ కుమ్మర, శాలివాహన సంఘ కార్పొరేషన్ చైర్మన్ మండెపూడి పురుషోత్తం, సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు నిడమానూరు హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి వై రామకృష్ణ, కోశాధికారి పి నాగరాజు, సంఘ గౌరవ అధ్యక్షుడు మురికిపూడి నాగబాబు, నాయకులు నాంపల్లి వీరనారాయణ, వినుకొండ అక్కయ్య, నాంపల్లి రమేష్ బాబు, కంబంపాటి ఓంకార్, పాటిపండ్ల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘంటసాల జయంతి సందర్భంగా మాస్టరి మెలోడీస్ కార్యక్రమం

**కళావేదిక వ్యవస్థాపకులు పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి**



నరసరావుపేట,మేజర్‌న్యూస్ అమర గాయకులు పద్మశ్రీ ఘంట సాల వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా ఈ నెల 4 న సోమ వారం స్థానిక ప్రకాష్ నగర్ లోని భువన చంద్ర టౌన్ హాల్ నందు మాస్టరి మెలోడీస్ కార్యక్రమం ద్వారా ఘంటసాల మధుర గీతాలు, సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ నరసరావుపేట కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి ఆదివారము ఒక ప్రకటన లో తెలిపారు, సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో సుశీల్ మీడియా ఎంటర్టైన్మెంట్ వ్యవస్థాపకులు బి.ఆర్ సుశీల్ కుమార్, పలువురు ప్రముఖ గాయని, గాయకులు సినీ గీతాలు ఆలపించునున్నట్లు ఆయన తెలిపారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గౌరవ అతిధిగా పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ తదితరులు హాజరవుతున్నారని తెలిపారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

వినుకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని నాగులవరం గ్రామంలో చిమటా లీలావతి విజ్ఞాన వికాస కేంద్రం లో ఆదివారం ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులైన పిల్లలకు ఆట,పాటల పోటీలు నిర్వహించి వారిని సకలాంగుల కంటే తక్కువ ఏమి కాదని సమానత్వాన్ని చాటి వారికి బహుమతులు అందజేశారు. కమిట్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో నాగులవరం సర్పంచ్ కోటేశ్వరరావు, దేవి, వికలాంగుల గ్రూప్ లీడర్ వెంకాయమ్మ, అంకిరెడ్డి, ప్రోగ్రాం మేనేజర్ ఉదయ్, ఓ.ఐ.ఏ ప్రాజెక్టు సుకన్య (సి ఆర్ పి) , సి ఎఫ్ ఝాన్సీ పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పలువురికి గాయాలు

రెంటచింతల మేజర్‌న్యూస్ మండల కేంద్రమైన రెంటచింతల లోని వివేకా టెక్నో స్కూల్ తెలుగు మీడియం దగ్గర వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తాపడి ముగ్గురికి తీవ్రగా యాలైన సంఘటన జరిగింది. స్థానిక ఆంజనేయస్వామి మాన్యం కాలనీకి చెందిన వ్యవసాయ కూలీలు ఆటోలో పనులకు వెళ్తుండగా అదుపుతప్పి ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మారెబోయిన ఆదిలక్ష్మి, గుమ్మా రమణ, అంజి లకు తీవ్రగాయాలు కాగ మరో 8 గ్గురికి స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే 108 వాహనం ద్వారా క్షతగాత్రులను స్థానిక ప్రవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం గుంటూరు ఓ ప్రవేటు ఆస్పత్రికి, స్వల్పంగా గాయపడిన వారిని గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిమితికి మించి వ్యవసాయ కూలీలతో ఆటోలు వెళ్తున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం వలన వివిధ పనులకు వెళ్లే కూలీలు ప్రమాదాల బారిన పడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.

## అగాపే లవ్ చారిటబుల్ ట్రస్ట్ కు అవార్డు



తెనాలి,మేజర్ న్యూస్: డిసెంబర్ 1 వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా హెచ్ఐవిపై పని చేసిన సంస్థలకు అవార్డులు అందజేశారు.ఏడాది నుండి ఏఆర్టి-సెంటర్ తెనాలికి వచ్చే హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఉచిత మినరల్ వాటర్,హెచ్ఐవితో జీవిస్తున్న చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో అగాపే లవ్ చారిటబుల్ ట్రస్ట్ కు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ- జడ్జి లీలావతి జిల్లా లెప్రసి,ఎయిడ్స్ టీబీ అధికారి శ్రీనివాసరావు,జిల్లా అధికారుల చేతులమీదగా ట్రస్ట్ అధ్యక్షులు పల్లికొండ రవికుమార్ కు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ డిపార్ట్మెంట్లో సూపర్వైజర్ గా పని చేస్తూ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవను గుర్తించి అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఈస్ట్ తాసిల్దార్



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ఎన్నికల కమిషనర్ ఆదేశాల ప్రకారం స్పెషల్ క్యాంప్ డే సందర్భంగా గుంటూరు ఈస్ట్ తాసిల్దార్ నగేష్ పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిధిలోని 101 నుంచి 110 పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రదర్శన, కొత్త ఓట్ల నమోదు తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఆర్వో కోటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్తి కన్నా ఆరోగ్యమే మిన్న - అంబటి మురళి



గుంటూరు, మేజర్ న్యూస్ : మట్టి వాసన ఉట్టి పడే పల్లెలే దేశానికి వెన్నెముకలని, పల్లెలు, గ్రామాల సమగ్రాభివృద్ధికి అనుక్షణం శ్రమిస్తున్న వైయస్ జగన్ మోహన్ రెడ్డి కృషి ఎంతైనా అభినందనీయమని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ అన్నారు. ఆదివారం పొన్నూరు మండలం ములుకుదురు, మాచవరం గ్రామాలలో ములుకుదురు కేంద్రంగా బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో భాగంగా నేత్ర జ్యోతి ఉచిత పరీక్ష శిబిరాన్ని అంబటి మురళీకృష్ణ స్థానిక పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ... ఆస్తి పాస్తుల కంటే ఆరోగ్యం మిన్న అనే భావన అందరిలో పెరగాలని, తద్వారా ప్రతి ఒక్కరూ నాణ్యమైన - ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవించగలుగుతారని ఆకాంక్షించారు. ముందస్తు వైద్య పరీక్షలు, కొద్దిపాటి జాగ్రత్తలతోనే నేత్ర సమస్యలను సునాయాసంగా అధిగమించ గలుగుతామని, కానీ ఈ విషయంలో చొరవ లోపించడంతో అధిక శాతం మంది పరీక్షలకు దూరంగానే ఉంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పల్లె ప్రజలకు నేత్ర సమస్యల పరిష్కారానికి మరియు వెలుగులు విరజిమ్మే భవిష్యత్తును అందించడానికి గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధతో బజరంగ్ నేత్ర జ్యోతి వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు చెప్పారు. గత రెండు రోజులుగా బజరంగ్ సేవా విభాగ బృందం ములుకుదురు, మాచవరం గ్రామాలలో ఇంటింటికి వెళ్లి నేత్ర జ్యోతి వైద్య పరీక్షా శిబిరం కరపత్రాలను అందజేసి, వారిని శిబిరానికి ప్రేమపూర్వకంగా ఆహ్వానించారు. మాచవరం గ్రామంలో స్థానిక శివాలయం మరియు క్రీస్తు లూథరన్ చర్చి, ములుకుదురు గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ సంఘం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ, బజరంగ్ నేత్ర జ్యోతి కంటి పరీక్షలకు ఆహ్వానించారు.

## బియల్ ఓ లు నిష్పాక్షపాతంగా వ్యవహరించాలి - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రజల భవిష్యత్తును మార్చే ఒకే ఒక ఆయధం ఓటు అని అటువంటి ఓటును కొంతమంది బి.యల్. ఓ లు అధికార పార్టీతో కుమ్మక్కు అయ్యి తొలగించాలని చుస్తే సహించేదిలేదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) హెచ్చరించారు. ఆదివారం నాడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ స్పెషల్ డ్రైవ్ కేంద్రాలను కోవెలమూడి రవీంద్ర (నానీ) సందర్శించారు. తొలుత గుజ్జనగుండ్ల, శ్రీనివాసరావు పేట, ఏ.టి అగ్రహారం,బృందావన్ గార్డెన్స్, రెడ్డి కాలేజీ ప్రాంతాల్లోని బూత్ లను పార్టీ ఏజంట్లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భముగా బి.యల్.ఓ లు ఫారం -7 లపై నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, అధికార పార్టీ మెప్పు కోసం ఇటువంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే జైలుకు వెళ్ళటం ఖాయమన్నారు. ఇదే తరహాలో విచ్చలవిడిగా ఫారం - 7 లు పెట్టిన వైసీపీ నేతల పై కేసులు పెట్టారని, వారి మీద చర్యలు తీసుకు న్నారో సంబంధిత అధికారులు ప్రజలు చెప్పాలన్నారు. పోలింగ్ కేంద్రలను సందర్శించిన వారిలో శుకవాసి శ్రీనివాస్ రావు, గంటా పెద్దాబ్బాయి , కసుకుర్తి హనుమంత రావు,బత్తుల జాన్ సైదా జనసేన నేతలు నేరెళ్ళ సురేష్ , ఆల్ల హరి తదితరులు ఉన్నారు.

## విభిన్న ప్రతిభావంతులను చేతనందించింది టీడీపీ ప్రభుత్వమే - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర అధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో కసుకుర్తి హనుమంత రావు అధ్యక్షతన కేకు కట్ చేసి, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణి చేసారు.ఈ సందర్భము గా కోవెలమూడి రవీంద్ర (నానీ) మాట్లాడుతూ... గత తెలుగుదేశం ప్రభుత్వంలో 500 రూపాయలు ఉన్న విభిన్న ప్రతిభావంతుల (వికలాంగుల) పింఛన్ ను 1500 కి పెంచారు! విభిన్న ప్రతిభావంతులను వివాహం చేసుకుంటే... 50వేలుగా ఉన్న ప్రోత్సాహకాన్ని... 1లక్ష రూపాయల కు పెంచి ఇవ్వడం జరిగింది! స్వయం ఉపాధి రుణాలకు... గతంలో 30 వేలుగా ఉన్న సబ్సిడీని... 1లక్ష రూపాయలకు పెంచడం జరిగింది!ట్రై సైకిల్స్ (త్రిచక్ర సైకిళ్ళు) స్థానంలో... ట్రై స్కూటర్స్ పంపిణీ చెయ్యడం జరిగిందని కోవెలమూడి రవీంద్ర గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో కసుకుర్తి హనుమంతరావు మాట్లాడుతూ... గత 18 సమవత్సరాల్ నుండి ఎన్టీఆర్ సేవ సదన్ ద్వారా దివ్యన్గులకు దుప్పట్లు, చీరలు, అందించటం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వం వచ్చిన తరువాత మెరుగైన సౌకర్యాలు కల్పించ పోవటం ద్వరా చిన్న చూపు చూసింది. ,వెలుగు శివ ప్రసాద్, వివి చౌదరి, సాయి, పేరయ్య, సుఖవాసి శ్రీనివాస్,నాగూర్,జాన్ సైదా, గంటా పెద్దఅబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల కార్మికులపై సెమినార్ విజయవంతం చేయండి : సిఐటియు



తుళ్లూరు మేజర్ న్యూస్ : సిఐటియు ఆధ్వర్యంల గుంటూరులోజరగనున్న 'కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు - ఉద్యోగులు, కార్మికులపై ప్రభావం' అనే రాష్ట్ర సెమినారులో ఉద్యోగులు ,కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వై నేతాజీ కోరారు.పర్స సత్యనారాయణ శతజయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో గుంటూరులోని ఎన్జీవో కళ్యాణమండపం లో డిసెంబర్ 17న జరిగే సెమినార్ ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సెమినార్ చేతి ప్రతులను తుళ్లూరులో ఆదివారం సిఐటియు నాయకులు ఆవిష్కరించారు.అనంతరం నేతాజీ మాట్లాడుతూ, కొత్తగూడెం ఎమ్మెల్యేగా ఎన్నికై,విశాఖ ఉక్కు సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోరాటంలో భాగంగా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన పరస సత్యనారాయణ కార్మిక వర్గం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు.పరస సత్యన్నారాయణ ఉమ్మడి రాష్ట్ర సిఐటియు అధ్యక్షులుగా రెండున్నర దశాబ్దాలు పనిచేశారని చెప్పారు. సత్యన్నారాయణ శతజయంతి సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఈ సెమినార్ను గుంటూరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తన జీవితాంతం కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేసిన పరస జీవితం ఆదర్శనీయమని అన్నారు.కొత్తగూడెంలోని సింగరేణి బొగ్గుగనుల్లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి శ్రమ జీవుల హక్కులకై పోరాడి అనేకమార్లు అరెస్ట యి జైలు జీవితం గడిపిన పరస సత్యనారాయణ ఆశయ స్ఫూర్తితో సిఐటియు కార్మిక సమస్యలపై మరింత పట్టుదలగా పనిచేస్తుందని అన్నారు. డిసెంబర్ 17 ఉదయం 10 గంటలకు గుంటూ రులో జరిగే సెమినార్ లో అతిథులుగా ఎమ్మెల్సీలు కె ఎస్ లక్ష్మణరావు,ఐ వెంకటేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ వి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి పాల్గొని ఉపన్యసిస్తారని చెప్పారు. ఉద్యోగులు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సెమినార్ ను జయప్రదం చేయాలని నేతాజీ కోరారు. కార్యక్రమంలో సిఐటియు రాజ ధాని డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎం రవి,ఎం భాగ్యరాజు,కె గ్రేస్,జె నరేంద్ర పాల్గొన్నారు.

## జగన్ నీవు మాకు వద్దు: తెదేపా నాయకులు కన్నా



గుంటూరు, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ కు జగన్ అవసరం అంటూ వైఎస్సార్ పార్టీ ఏపీ నీడ్స్ జగన్ పేరుతో కార్యక్రమం నిర్వహిస్తుంది. ఆ మాట అనుకునే అర్హత సీఎం జగన్మోహన్ రెడ్డికి లేదని మాజీ మంత్రి, టిడిపి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం గుంటూరు నగరంపాలెంలోని ఆయన నివాస గృహంలో విలేకరులతో మాట్లాడారు. ఏపీకి జగన్ అవసరం లేదని చెప్పటానికి మా దగ్గర సవాలక్ష కారణాలు ఉన్నాయన్నారు. మద్యం నిషేధిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక లక్షల కోట్ల అమ్మకాలు చేసి సంసారాలు నాశనం చేస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పి ప్రస్తుతం జిపిఎస్ తీసుకువచ్చి ఉద్యోగుల గొంతు కోసినందుకు జగన్... నువ్వు ఇక మాకు వద్దు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తానని చెప్పి ఒక్క సంవత్సరం కూడా జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయలేదు. చంద్రబాబు హయాంలో 72% పూర్తయిన పోలవరాన్ని రివర్స్ ట్రెండింగ్ పేరుతో పూర్తి చేయనందుకు జగన్ ఇక మాకు వద్దు. కొత్తగా రోడ్లు వేయకపోయినా.. కనీసం రోడ్లపై గుంతలను పూడ్చలేకపోయావు. కొత్తగా ఏర్పడిన ఏపీకి రాజధాని లేకుండా మూడు రాజధానులు పేరుతో ప్రజల భవిష్యత్తు నాశనం చేశావు. అస్తవ్యస్త విద్య విధానంతో విద్యను విద్యార్థులకు దూరం చేస్తున్నావు. కరోనా సమయంలో మాస్కులు అడిగిన డాక్టర్ సుధాకర్ ను మానసికంగా హింసించి చనిపోయేలా చేసావు. దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు పై ఏ చర్యలు తీసుకోకుండా నెత్తిన పెట్టుకున్నావు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తే దాన్ని రద్దు చేశావు. రాష్ట్రంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతుంటే పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు లేకపోవడం వల్ల నిరుద్యోగం పెరిగిపోయింది. పంచాయితీలను నీరు కార్చావు. సర్పంచులకు తెలియకుండా వారి నిధులు దారి మళ్ళించావు. ఇలా నీ పాలన వైఫల్యాలను చెప్పుకుంటూ పోతే కొండవీటి చాంతాడంత లిస్ట్ అవుతుంది. అందువల్ల ఏపీకి ఇక నువ్వు అవసరం లేదు జగన్ అని కన్నా లక్ష్మీనారాయణ వివరించారు. అనంతరం సీఎం జగన్ పరిపాలన వైఫల్యాలకు సంబంధించిన పుస్తకాన్ని విడుదల చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, శివ నాగులు తదితరులు పాల్గొన్నారు.